29.09_Thur-Tharanam 1-8.qxd 9/28/2024 6:08 PM Page 1




www.tharanam.net

# తరణం
THARANAM

POSTAL REG-NUMBER CDP/035/2023-2025
RNI NO APTEL/2016/69526

**తరణం శుభమస్తు**
ఆదివారం సెప్టెంబర్ 29 2024
శ్రీ క్రోధి నామ సంవత్సరందక్షిణాయణం – వర్ష ఋతువుభాద్రపద మాసం – బహుళ పక్షం
తిథి : ద్వాదశి వారం : ఆదివారం (భానువాసరే)
నక్షత్రం : ఆశ్రేష దుర్ముహూర్తము : సా4.14 – 5.02అమృతకాలం : ఊ5.55
రాహుకాలం : 4.30 –6.00
యమగండ/కేతుకాలం : మ12.00 – 1.30
సర్వేజనా సుఖినో భవంతు –శుభమస్తు
వి మల్లికార్జున స్వామి

సంపుటి : 09 సంచిక : 28 వైఎస్ఆర్/కడప ఆదివారం 29 సెప్టెంబర్ 2024 ఎడిటర్.. నీలం ఆంజనేయ రెడ్డి పేజీలు :08 వెల: రూ. 4.00

Vol : 09 Issue : 28 YSR/KADAPA Sunday, 29 September 2024 Editor. Neelam .Anjaneya Reddy Pages:08 Rs. 4.00

# జవాన్ల త్యాగం కాంగ్రెస్‌కు తెలియదు

### మోదీ ఫైర్

శ్రీనగర్: సెప్టెంబర్ 28. (తరణం బ్యూరో)జమ్మూకశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు కొనసాగుతున్నాయి. ఈనేపథ్యంలోనే జమ్మూలో భాజపా ఏర్పాటుచేసిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొన్నారు.భారీగా హాజరైన ప్రజలనుద్దేశించి మోదీ ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన ప్రతిపక్షాలపై విరుచుకుపడ్డారు.కాంగ్రెస్, ఎన్సీపీ, పీడీపీ ఈ మూడు కుటుంబ పార్టీలతో జమ్మూకశ్మీర్ ప్రజలు విసిగిపోయారని ప్రధాని విమర్శించారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్షను ఈ ప్రాంత ప్రజలు కోరుకోవడం లేదన్నారు. ఉగ్రవాదం, వేర్పాటువాదం, రక్తపాతానికి దూరంగా ఉండాలని వారు ఆకాంక్షిస్తున్నారని ప్రధాని పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణాలు త్యాగం చేసిన జవాన్ల విలువ కాంగ్రెస్‌కు తెలియదంటూ ఆ పార్టీపై తీవ్ర ఆరోపణలు చేశారు."కాంగ్రెస్ హయాంలో సరిహద్దుల్లో కాల్పులు జరిగినప్పుడల్లా ఆ పార్టీ తెల్ల జెండాలను ఎగురవేసింది. కానీ, భాజపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. భారత్ ఉగ్రవాదులపై ఎదురుకాల్పులకు దిగింది. 2016 సెప్టెంబరు 28 రాత్రి సర్జికల్ స్ట్రైక్ జరిగింది. శత్రువుల భూభాగంలోకి వెళ్లి దాడి చేయగలిగిన నవ భారత్‌ను నాడు ప్రపంచమంతా చూసింది. దేశ రక్షణ కోసం జవాన్లు చేసిన త్యాగం విలువ ఆ పార్టీకి తెలియదు. వారిని ఎన్నడూ గౌరవించలేదు.



నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ సైనికులకు మాయమాటలు చెప్పింది. 'వన్ ర్యాంక్, వన్ పెన్షన్' ఇస్తామంటూ వారిని ఎదురుచూసేలా చేసింది" అని తీవ్ర ఆరోపణలు చేశారు.

# స్వర్ణాంధ్ర సాధనకు సూచనలు పంపండి

### సీఎం చంద్రబాబు



అమరావతి: సెప్టెంబర్ 28. (తరణం బ్యూరో)స్వర్ణాంధ్ర సాధనకు ప్రజల నుంచి సూచనలు ఆహ్వానిస్తున్నట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. ఈమేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ప్రజలు తమ అభిప్రాయాలు, సూచనలను swarnandhra.ap.gov.in/Suggestions ద్వారా పంపవచ్చన్నారు.ఇలా చేసిన అనంతరం అభినందనలను ఇ-సర్టిఫికెట్ ద్వారా అందుకోవచ్చని చెప్పారు. 2047 నాటికి మెరుగైన వృద్ధిరేటు సాధనే లక్ష్యమని తెలిపారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌ఏ2047 వైపు ప్రయాణాన్ని ప్రారంభించామని చెప్పారు. ఏపీ భవిష్యత్తు రూపకల్పనకు పౌరుల సూచనలు ఆహ్వానిస్తున్నట్లు చంద్రబాబు పేర్కొన్నారు. ప్రతి సూచనను పరిగణనలోకి తీసుకుంటూ సమష్టిగా స్వర్ణాంధ్రను నిర్మించుకుందామన్నారు.

# అక్రమ వలసలపై హారిస్ వ్యాఖ్యలు

### . ట్రంప్ కౌంటర్

వాషింగ్టన్: సెప్టెంబర్ 28 (తరణం బ్యూరో) నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనుండటంతో అభ్యర్థులు డొనాల్డ్ ట్రంప్, కమలాహారిస్ పోటాపోటీగా ప్రచారాలు చేస్తున్నారు. ఇందులోభాగంగా డెమోక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలాహారిస్ అరిజోనాలోని డగ్లస్‌కు చెందిన యూఎస్-మెక్సికో సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించారు.ప్రజలనుద్దేశించి ప్రసంగించిన ఆమె కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలోకి అక్రమ వలసలను నివారించేందుకు అమెరికా సరిహద్దుల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటుచేస్తానని హారిస్ పేర్కొన్నారు. అమెరికా ఇమిగ్రేషన్ వ్యవస్థను సరిచేస్తానని వెల్లడించారు. ఎన్నోఏళ్లుగా యూఎస్‌లో నివాసముంటున్న ఎటువంటి ధ్రువీకరణ పత్రాలు లేని వలసదారులకు పౌరసత్వం కల్పించడానికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ప్రకటించారు."డొనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఉన్న నాలుగేళ్లలో మన విచ్ఛిన్నమైన ఇమిగ్రేషన్ వ్యవస్థను సరిదిద్దడానికి ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇమిగ్రేషన్ ఏజెంట్ల కొరత సమస్యను పరిష్కరించలేదు. విదేశీయులు దేశంలోకి ప్రవేశించడానికి ఎటువంటి చట్టబద్ధమైన మార్గాలను రూపొందించలేదు. ఈవిధంగా రాజకీయాలు చేయడానికి ప్రజలను ఉపయోగించుకునే వారికంటే దేశ భద్రత గురించి శ్రద్ధ వహించే వారికి ఎన్నికల్లో ప్రజలు తమ మద్దతు ఇవ్వాలి" అని హారిస్ పేర్కొన్నారు. మాజీ సరిహద్దు రాష్ట్ర అటార్నీ జనరల్‌గా విధులు నిర్వహించిన తనకు సరిహద్దు వద్ద భద్రత, చట్టాలను అమలుచేయడం వంటివాటిపై అవగాహన ఉందని తెలిపారు. గతంలో తాను తుపాకులు, మాదకద్రవ్యాలు, మానవుల అక్రమ రవాణా వంటి విషయాల్లో అంతర్జాతీయ క్రిమినల్ సంస్థలను విచారించినట్లు



పేర్కొన్నారు. కాగా హారిస్ వ్యాఖ్యలపై రిపబ్లికన్ పార్టీ అధ్యక్ష అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేశారు. నాలుగేళ్లుగా సరిహద్దు వద్దకువెళ్లని హారిస్‌కు ఎన్నికల వేళ అక్రమ వలసల సమస్య గుర్తొచ్చిందా అని ప్రశ్నించారు. సరిహద్దులకు వెళ్లి ప్రసంగించడానికి ఇది సరైన సమయం కాదని దుయ్యబట్టారు. ఆ సమస్య గురించి ఆలోచించేవారే అయితే నాలుగేళ్లుగా సరిహద్దు వద్దకు వెళ్లకుండా ఏం చేశారని అడిగారు. హింసాత్మక మూకలు అమెరికాలో ప్రవేశించి ఇక్కడ హత్యలు, అత్యాచారాలు చేస్తున్నా ఆమె పట్టించుకోలేదని మండిపడ్డారు. చిన్న పట్టణాలన్నింటినీ హారిస్ శరణార్థుల శిబిరాలుగా మార్చేశారని ఆరోపించారు.

# హైదరాబాద్‌లో రాష్ట్రపతికి ఘనస్వాగతం



హైదరాబాద్: సెప్టెంబర్ 28. (తరణం బ్యూరో) ఒక రోజు పర్యటన నిమిత్తం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ వచ్చారు. ఉదయం బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకార్, అధికారులు తదితరులు ఘన స్వాగతం పలికారు.తర్వాత మేడ్చల్ జిల్లాలోని శామీర్‌పేట్‌లో నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయం 21వ స్నాతకోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరవనున్నారు. అనంతరం బొల్లారంలోని రాష్ట్రపతి నిలయానికి చేరుకుని.. భారతీయ కళా మహోత్సవాన్ని ప్రారంభిస్తారు.

# ఇజ్రాయెల్ మాకు చెప్పలేదు.. దాడులు జరుగుతుంటే తెలిసింది

### అమెరికా

వాషింగ్టన్: సెప్టెంబర్ 28. (తరణం బ్యూరో)హెజ్‌బొల్లా గ్రూప్‌పై ఇజ్రాయెల్ వరుసగా భీకర దాడులు చేస్తోంది. హెజ్‌బొల్లా అధిపతి హసన్ నస్రల్లా లక్ష్యంగా లెబనాన్ రాజధాని నగరం బీరుట్‌లో కురిసిన ఈ బాంబుల వర్షం పై అమెరికా రక్షణమంత్రి లాయిడ్ ఆస్టిన్ స్పందించారు.వాటిపై తమకు బెంజమిన్ నెతన్యాహు ప్రభుత్వం ముందుగా సమాచారం ఇవ్వలేదని తెలిపారు. అలాగే ఇజ్రాయెల్ రక్షణశాఖ మంత్రితో మాట్లాడేసరికే దాడులు జరుగుతున్నాయని వెల్లడించారన్నారు."మాకు ముందుగా సమాచారం లేదు. నిజానికి ఆపరేషన్ జరుగుతున్నప్పుడు నేను ఇజ్రాయెల్ రక్షణమంత్రితో మాట్లాడాను. కొన్ని గంటల క్రితమే ఆపరేషన్ ప్రారంభమైందని నాకు చెప్పారు. ఈ దాడులు, తదనంతర పరిస్థితులను వారు అంచనా వేస్తున్నారు. ఇప్పుడు



మీకు చెప్పడానికి నావద్ద తగినంత సమాచారం లేదు. మరిన్ని వివరాల కోసం ఇజ్రాయెల్ రక్షణ మంత్రితో ఫోన్‌లో సంభాషిస్తాను" అని లాయిడ్ వెల్లడించారు.

# సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ విద్యావేత్తల బహిరంగ లేఖ



హైదరాబాద్: సెప్టెంబర్ 28. (తరణం బ్యూరో) సీఎం రేవంత్‌రెడ్డికి తెలంగాణ విద్యావేత్తలు బహిరంగ లేఖ పంపారు. లేఖ రాసిన వారిలో ఎమ్మెల్సీ కోదండరామ్, హరగోపాల్, ఘంటా చక్రపాణి, దొంతి నరసింహారెడ్డి ఉన్నారు.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి చెందిన భూమిని జవహర్ లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయానికి కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నామమాత్రం ఫీజుతో విద్య అందిస్తున్న ఏకైక వర్సిటీ అంబేద్కర్ విశ్వవిద్యాలయం అని చెప్పారు. దీన్ని నిలబెట్టుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని పేర్కొన్నారు

# వైకాపా పాలనలో జరిగిన గనుల దోపిడీపై విచారణ జరపాలి

### వైఎస్ షర్మిల

విజయవాడ:సెప్టెంబర్ 28 (తరణం బ్యూరో) వైకాపా ప్రభుత్వ పాలనలో జరిగిన గనుల దోపిడీపై గనుల శాఖ మాజీ డైరెక్టర్ వెంకట్ రెడ్డి లాంటి తీగలే కాదు, పెద్ద డొంకలు కూడా కదలాలని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు.ఆ పెద్ద డొంక ఏ ప్యాలెస్‌లో ఉన్నా.. విచారణ జరపాలని ఆమె డిమాండ్ చేశారు. రూ.2,566 కోట్ల దోపిడీకి పాల్పడిన ఘనుడు వెంకట్ రెడ్డి అయితే.. తెరవెనుక ఉండి, సర్వం తానై, రూ.వేల కోట్లు కాజేసిన ఆ ఘనాపాటి ఎవరో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసని విమర్శించారు. ఐదేళ్లుగా రాష్ట్రంలో అడ్డగోలుగా సహజ సంపదను దోచుకుని తిన్నారని ఆరోపించారు. అస్మదీయ కంపెనీలకు మైనింగ్ కాంట్రాక్టులు ఇచ్చారని, టెండర్లు, ఒప్పందాలు, నిబంధనలన్నీ బేఖాతరు చేసి.. అనుకున్న కంపెనీకి టెండర్లు కట్టబెట్టారని ఆరోపించారు. ఎన్‌జీటీ నిబంధనలను తుంగలో తొక్కారని షర్మిల



విమర్శించారు. రాష్ట్ర ఖజానాకు రావాల్సిన నిధులు సొంత ఖజానాకు తరలించారన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన మైనింగ్ కుంభకోణంపై ఏసీబీ విచారణతో పాటు.. పూర్తి స్థాయిలో సమగ్ర దర్యాప్తు జరపాల్సిన అవసరం ఉందన్నారు. చిన్న చేపలను ఆడించి సొమ్ము చేసుకున్న పెద్ద తిమింగలాన్ని పట్టుకొనేలా దర్యాప్తు జరగాలని కూటమి సర్కార్‌ను డిమాండ్ చేస్తున్నామన్నారు. సహజ వనరుల దోపిడీపై సీబీఐ విచారణ జరగాలన్నారు.

# జిల్లా స్థాయి క్రీడల్లో బంగారు పతకాలను సాధించిన బీరం కళాశాల

## కడప విద్యార్థి.



లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబర్ 28 తరణం విలేఖరి ర్యాంకులు, పర్సెంటైల్ ఏ కాదు క్రీడల్లో కూడా మాదే విజయం అని బీరం కళాశాల విద్యార్థులు నిరూపించారు అన్నమయ్య జిల్లా, రైల్వే కోడూరు ప్రభుత్వ కళాశాలలో ఎస్ జి ఎఫ్ ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్– 19 టైక్వాండో మరియు వ్రేజిలింగ్ జిల్లాస్థాయి క్రీడల్లో వైయస్సార్ కడప జిల్లా బీరం జూనియర్ కళాశాల – కడప విద్యార్థి అయిన వేముల ముని చైతన్య (ఇంటర్ ఫస్టియర్) విద్యార్థి అత్యుత్తమమైన ప్రతిభ కనపరిచి జిల్లా స్థాయిలో రెండు బంగారు పతకాలను సాధించి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా బీరం విద్యాసంస్థల అధినేత మరియు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు అయిన బీరం సుబ్బారెడ్డి , మాట్లాడుతూ సాధించాలనే సంకల్పం బలంగా ఉంటే విశ్వం మొత్తం మనకు అనుకూలంగా మారి మనకు సహకరిస్తూ మనల్ని గెలుపు బాటలో నడిపిస్తుందని, ఒకటి కాదు రెండు బంగారు పత కాలు సాధించిన ఘనత బీరం జూనియర్ కళాశాల – కడప విద్యార్థులకు సొంతమని క్రీడల్లోనే కాదు ర్యాంకులు సాధించడంలో కూడా బీరం విద్యాసంస్థల దే ఎప్పుడూ తొలిమెట్టని వారు తెలిపారు. బంగారు పతకాలు సాధించిన విద్యార్థి ముని చైతన్యను ఘనంగా సత్కరించి, అభినందించారు. కార్యక్రమంలో బీరం విద్యా సంస్థల డైరెక్టర్ స్వాతి శ్రీకాంత్ గారు, బీరం జూనియర్ కళాశాల –కడప ప్రిన్సిపల్ బషీర్ అహమ్మద్,వైస్ ప్రిన్సిపల్ సుధారాణి, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

## ఎస్ఐ.ప్రతాప్ రెడ్డి



కమలాపురం , సెప్టెంబర్ 27(తరణం విలేఖరి) వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా లైసెన్స్ మరియు ఎలిమెంట్ కలిగి ఉండాలని ఎస్ఐ. ప్రతాప్ రెడ్డి తెలిపారు శుక్రవారం స్థానిక ఆర్ఎస్ రోడ్డు లో వాహనాల తనిఖీ చేపట్టారు. లైసెన్స్ ఎలిమెంట్ తదితర రికార్డులను పరిశీలించారు లైసెన్సు ఎలిమెంట్ లేని వారికి జరిమానా విధించారు అనంతరం ఆయన మాట్లాడుతూ వాహనదారులు తప్పనిసరిగా లైసెన్స్ ఎలిమెంట్ మరియు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఏదైనా ప్రమాదం జరిగితే లైసెన్స్ ఇన్సూరెన్స్ లేనప్పుడు ఎలాంటి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందమన్నారు దాంతో తమ కుటుంబ సభ్యులు కూడా ఇబ్బందులకు గురి అయ్యే అవకాశం ఉందన్నారు మరియు చిన్నపిల్లలు వాహనాలతో రోడ్డుపైకి వస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు వాహనాలు నడిపే సమయంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ ప్రజలకు వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# తిలాతర్పణం చేయండి

## పితృదేవతల అనుగ్రహం పొందండి.
## మహాలయ పక్ష అమావాస్య సందర్భంగా..
## సామూహిక తిలా తర్పణకార్యక్రమం
## కడపగాయత్రి సదనంలో

కడప, కార్పొరేషన్ సెప్టెంబర్ 27 (తరణం విలేకరి) మహాలయ పక్షఅమావాస్య సందర్భంగా పెద్దలకు తిలాతర్పణం కార్యక్రమం చేసేదానికి బ్రాహ్మణల సౌకర్యార్థం చిన్న చౌక్ బైపాస్ రోడ్ లోని గాయత్రి సదనంలో సమైక్య బ్రాహ్మణ సమాఖ్య, అర్చక పురహిత సంఘం, జిల్లా బ్రాహ్మణ సంఘం , ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినట్లు బ్రాహ్మణ సంఘాల నాయకులు తెలియజేశారు 2వ తేదీ ఉదయం. 10 గంటలకు తిలా తర్పణ కార్యక్రమం ప్రారంభమవుతుంది. కార్యక్రమానికి వచ్చేటటువంటి బ్రాహ్మణులు పంచ, టవలు ,చెంబు,గ్లాసు, ఉద్ధరిని, ఆర్గ పాత్ర, తెచ్చుకోవాలని మిగతా సామాన్లు బ్రాహ్మణ సంఘాల ఆధ్వర్యంలో గాయత్రి సదనం వాళ్లు అందజేస్తారని తెలిశారు, కాబట్టి బ్రాహ్మణ సోదరులు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోని పితృదేవతల పాత్రకు కృపలు కావాలని కోరుకుంటున్నామని బ్రాహ్మణ సంఘం నాయకులుతెలిపారు. పితృదేవతల ఆశీర్వాదం ఉంటే వంశ వృద్ధి, ఆర్థిక ఎదుగుదల, మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని, కుటుంబ చికాకులు తొలిగిపోతాయని, పిల్లలు మంచి బుద్ధులు సత్ప్రవర్తన, ఏర్పడేదానికి అవకాశం ఉంటుందని ప్రముఖ పురహితులు, ఆధ్యాత్మికవేత్తలు తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో సమైక బ్రాహ్మణ సంఘం నాయకులు డాక్టర్ గోపీనాథ్, శివరావు, బాలాజీ, ఉమామహేశ్వరరావు, మాచిరాజు రమణయ్య , ముని రామచంద్ర రావు, శంకర్ నారాయణ, అర్చక పు రోహిత సంఘ నాయకులు పిడతల గోపాలకృష్ణ, శశి స్వామి,, కిషోర్. శేఖర్. గ ణ శ్, జిల్లా బ్రాహ్మణ సంఘం నాయకులు, పి వి ఎస్ వి ప్రసాదరావు,ఐ. భాస్కరరావు, తదితరులు పాల్గొన్నారు

# హామీలు అమలు చేయలేక బాబు లడ్డు రాజకీయం

## ఎమ్మెల్యే ఆకేపాటి





రాజంపేట.సెప్టెంబర్. 28(తరణం ప్రతినిధి)ఎన్డీఏ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తయినా మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో ఒకటి కూడా అమలు చేయలేక చంద్రబాబు నాయుడు అత్యంత పవిత్రమైన తిరుమల పుణ్యక్షేత్రాన్ని అపహాస్యం చేస్తూ లడ్డూ రాజకీయం చేస్తున్నాడని రాజంపేట శాసనసభ్యులు ఆకేపాటి అమర్నాథ్ రెడ్డి ఆరోపించారు. శనివారం ఆయన పట్టణ శివారులోని యల్లమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల అనంతరం పాత్రికేయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆకేపాటి మాట్లాడుతూ విజయవాడలో సంభవించిన వరదలకు జగన్మోహన్ రెడ్డి కారణమని నిందలు వేయడం హాస్యాస్పదమని అన్నారు. ఇచ్చిన హామీలలో ఒకటి కూడా నెరవేర్చుకున్న ప్రజలను నిట్ట నిలువునా మోసం చేస్తున్నాడని అన్నారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల పుణ్యక్షేత్రంపై రాజకీయాలు చేయడం సబబు కాదన్నారు. వైసీపీ ప్రభుత్వంలో తిరుమలలో జంతువుల కొవ్వు కలిపారన్న చంద్రబాబు చేసే ఆరోపణలు నిజమైతే రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని సిట్ తో కాకుండా కేంద్ర దర్యాప్తు బృందం సిబిఐతో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రిని తిరుమల వెళ్ళనీయకుండా డిక్లరేషన్ కోరడం ఏంటని ప్రశ్నించారు. భగవంతుడి ముందు అందరూ సమానమేనని, కుల మతాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలనుకోవడం సరైన పద్ధతి కాదన్నారు. చంద్రబాబు నుంచి రాజకీయాలు ప్రజలు గమనిస్తున్నారని, ముందుగా ఇచ్చిన హామీలు అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని, లేనిపక్షంలో ప్రజాపక్షాన వైసిపి రోడ్లపైకి వచ్చి పోరాటాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పోలా శ్రీనివాసులు రెడ్డి, అన్నమాచార్య యూనివర్సిటీ వైస్ చైర్మన్ చొప్పా యల్లారెడ్డి, మహిళా నాయకురాలు మిరియాల సురేఖ, వైసీపీ నాయకులు సత్యాల రామకృష్ణ, దాసరి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

# యామవరం రైతులకు 50 మినీ కిట్లు ఉచితంగా ప్రొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ

## నూతన వంగడాలు ద్వారా అధిక దిగుబడులు సాధించే దిశగా రైతులకు మినికిట్స్ రూపంలో ప్రొద్దుతిరుగుడు విత్తనాలు పంపిణీ.



ముద్దనూరు సెప్టెంబర్ 28 (తరణం విలేఖరి)ముద్దనూరు మండలం లోని యామవరం రైతు సేవా కేంద్రంలో రైతులకు ఉచితంగా యన్.డి. యస్. హెచ్ 1012 రకంను మినికిట్స్ చిరు సంచుల పథకం క్రింద 50 ప్యాకెట్లను,50 మంది రైతులకు గ్రామ నాయకుడు చప్పిడి. లక్ష్మీ రెడ్డి చేతుల మీదుగా అందచేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి.వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు కు ఒక్కొక్క ప్యాకెట్ చొప్పున 50 మంది రైతులకు ఉచితంగా ప్రొద్దుతిరుగుడు విత్తనాలను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ రకం విత్తనం మన ప్రాంతానికి అనుకూలంగా ఉంటుందా లేదా అని అలాగే, చీడ పీడలు ఆశించకుండా తట్టుకుంటాయ లేదా పంట పెరుగు దల, దిగుబడులు ఎంత మేరకు వస్తాయి అనే విషయాలను తెలుసుకుని రాబోయే కాలంలో మన ప్రాంతానికి అనుకూలం గా ఉంటే విస్తారంగా సాగు చేసుకునేందుకు తద్వారా విస్తృతంగా సాగు చేయుటకు వ్యవసాయ శాఖ ద్వారా ఈ రకం విత్తనాలను అందిస్తున్నాము.ఈ కార్యక్రమంలో గ్రామ ఆర్.యస్.కె.సిబ్బంది బి.గంగయ్య, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# తిరుమల ప్రతిష్టను మంట కలిపిన టిడిపి,వైకాపా, జనసేన,బిజెపి పార్టీలు

## డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి.



కమలాపురం, సెప్టెంబర్ 27(తరణ0విలేఖరి)టిడిపి,వైకాపా,జనసేన ,బిజెపి పార్టీలు టిటిడి ప్రతిష్టను మంట కలిపాయి. అని తులసి రెడ్డి అన్నారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ భక్తుల నమ్మకాన్ని, విశ్వాసాన్ని దెబ్బకొట్టాయ్యరాగ్,ఏ.ఆర్ కిర్పారాం,వైష్ణవి,ప్రీమియర్ అనే 5 కంపెనీలు తిరుమలకు నెయ్యి సరఫరాచేస్తాయి,అందులో ఏ.ఆర్ అనే కంపెనీ సరఫరా చేసిన కొన్ని ట్యాంకర్లలో కల్తీ జరిగినట్లు తేలింది,ఆ నెయ్యిని వెనక్కు పంపాము.లడ్డూల తయారీలో వాడలేదు అని టిటిడి ఇఓ శ్యామల రావు చెబుతున్నారు. ముఖ్య మంత్రి మాత్రం కల్తీ నెయ్యిని లడ్డూల తయారీలోవాడారు,అపవిత్రత జరిగింది అని అంటున్నారు.ఎవరి వాదన నిజం? ఒకవేళ ముఖ్యమంత్రి వాదనేనిజంఅనుకుందాం.కల్తీ నెయ్యి సరఫరా జరిగింది,లడ్డూల తయారీలోవాడింది,అపవిత్రత జరిగిందీచంద్రబాబు పాలనలోనే కదా!ఇది చంద్రబాబు సెల్ఫ్ గోల్ కొట్టుకోవడం కాదా?మగని కొట్టి మొగసాల నెక్కిన చందం కాదా?అపవిత్రత జరగలేదని చెబుతుంటే జరిగిందని పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టడం విడ్డూరం. సనాతన ధర్మం గురించి బిజెపి,జనసేన నాయకులు మాట్లాడడం హాస్యాస్పదం.అపద్ధాలు చెప్పేవారిని,మోసం చేసేవారిని కీర్తించడం సనాతన ధర్మమా,బిజెపి అధికారం లోకి వస్తె ఆంధ్ర ప్రదేశ్ కు ప్రత్యేక హొదా ఇస్తామని వేంకటేశ్వర స్వామి సాక్షిగా తిరుపతిలో మోడీ చెప్పారు.అధికారం లోకి వచ్చాక హొదా ముగిసిన అధ్యాయంఅన్నారు.ఇదేనా సనాతన ధర్మ మ్? బిజెపిమోసంచేసింది.రెండు పాచిపోయిన లడ్డు ఇచ్చింది అని పవన్ కళ్యాణ్ అనలేదా?మరి ఇప్పుడు హొదాఇవ్వమని మోడీని బిజెపి,జనసేన నాయకులు నిలదీయాలి కదా?వీళ్లా సనాతన ధర్మంగురించిమాట్లాడేది? డిక్లరేషన్ మీద సంతకం పెట్టాల్సి వస్తుంది అని తిరుమల పర్యటన రద్దు చేసుకోవడం ద్వారా జగన్ సెల్ఫ్ గోల్ కొట్టుకున్నారు.వేంకటేశ్వర స్వామి మీద తనకు నమ్మకం లేదని చె ప్పినట్లయింది.నిబంధనలు అందరికీ వర్తిస్తాయి.హిందూ మతానికి చెందిన పురుషులు కూడా పంచే కట్టుకొని పోవాలి .అది అక్కడి రూల్. రూల్సును అందరూపాటించాల్సిందే.ఇప్పటికైనా ఈ వ్యవహారం కోర్టు పరిధిలో వుందికాబట్టి కోర్టు ఉత్తర్వుల కోసం వేచి చూద్దాం.మతరాజకీయాలు ,వేంకటేశ్వర స్వామి వారి పేరు చెప్పి రాజకీయాలు చేయడం మానుకోవాలని టిడిపి,వైకాపా,జనసేన,బిజెపి నాయకులకు విజ్ఞప్తి. చేస్తున్నానని తులసి రెడ్డి అన్నారు..

# చదువే మనిషికి నశించని ఆభరణం



కమలాపురం, సెప్టెంబర్ 27(తరణం విలేకరి)స్థానిక కోగటం రోడ్డులో ఉన్న జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఈరోజు ఉదయం ఏకలవ్యా ఫౌండేషన్ సహకారంతో "వంటింట్లో వాడే పదార్థాల ప్రయోజనాలు" అంశంపై జరిగిన ప్రాజెక్టు పనిపోటీనిర్వహించారు.అందులో విజేతలైన విద్యార్థులకు జిల్లా టిడిపి మైనారిటీ అధ్యక్షులు ఖాదర్ భాషా చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఖాదర్ భాషా మాట్లాడుతూ పోటీ తత్వంతో చదివి మంచి మార్కులు సాధించాలన్నారు.ఇటీవల కలెక్టర్ 10వతరగతివిద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ లో మండలం టాపర్ గా నిలిచిన పునిత్ కుమార్ రెడ్డి కి రూ.1500,మూడవ స్థానంలో నిలిచిన జహీర్,అశ్వాక్ లకు రూ.600 బహూకరించారు. అందుకు ప్రిన్సిపల్ ఖాజా పర్వీన్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సాయి కుమార్, జనార్ధన్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి,రాఘవ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు .

# భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడి మతోన్మాదాన్ని తరిమికొడదాం

## ఎస్ఎఫ్ఐ నాయకులు

రాజంపేట. సెప్టెంబర్. 28 (తరణం ప్రతినిధి) భగత్ సింగ్ స్ఫూర్తితో పోరాడి మతోన్మాదాన్ని తరిమికొడతామని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రమణ అన్నారు. శనివారం భగత్ సింగ్ 117వ జయంతి కార్యక్రమాన్ని ఎస్ఎఫ్ఐ రాజంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మన్నూరు హై స్కూల్ నందు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ఉపాధ్యాయులు పాల్గొని భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది. ఈ ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ప్రమీల మాట్లాడుతూ 1907, సెప్టెంబర్ 28వ తేదీ లాయల్పూర్ జిల్లా బంగా గ్రామంలో జన్మించిన భగత్ సింగ్ లాల లజపతిరాయి మహాత్మా గాంధీ పిలుపులను అందుకొని భారత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని తెలిపారు. ఏడు సంవత్సరాల వయసులో గద్దర్ వీరుడైన కర్తర్ సింగ్ ని బ్రిటిష్ పోలీసులు అరెస్టు చేస్తే వాళ్ల చిన్నమ్మకు ధైర్యం చెప్పాడని తెలిపారు. తమ పెరట్లో తుపాకులు నార్తే అవి పెరిగి భారీగా తుపాకులు కాస్తాయని వాటి ద్వారా బ్రిటీష్ సామ్రాజ్యవాదులను తరిమి కొట్టొచ్చు కదా అని తన తండ్రికి తెలిపిన వ్యక్తి అని అన్నారు. లాలజపతిరాయ్ పై బ్రిటిష్ ప్రభుత్వం కాల్పులు జరిపితే ప్రతి చర్యగా సాండర్స్ అనే పోలీసును కాల్చి చంపారని ఆ తర్వాత భగత్ సింగ్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక విప్లవ పోరాటాలను గ్రంథాలను అధ్యయనం చేసి టెర్రరిజం నుండి మార్క్సిజం వైపుకు, ఆస్తికము నుండి నాస్తికం వైపుకు మారారని తెలిపారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ మాట్లాడుతూ భగత్ సింగ్ నౌజవాన్ భారత్ సభ, హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికం ఆర్మీ అసోసియన్ పేరుతో ఆనాటి విద్యార్థును, యువకులను స్వతంత్ర పోరాటంలో పాల్గొనేలా చేశారని తెలిపారు. స్వతంత్ర పోరాటానికి తూట్లు పొడిసే విధంగా లాలాలజపతిరాయ్ ఇందు మహాసభకు వెళ్లడంతో మహమ్మద్ అలీ జిన్నా ముస్లిం లీగ్ తో పనిచేయడం వల్ల తీవ్రంగా వ్యతిరేకించిన వ్యక్తి భగత్ సింగ్ అని తెలిపారు. నాన్న క్షమాభిక్ష కోరమంటే



సున్నితంగా తిరస్కరించి తండ్రిగా జన్మ ఇవ్వడం వరకే నీ హక్కు ఎలా బ్రతకాలి, ఎలా చనిపోవాలని నా ఇష్టమని తెలిపిన వ్యక్తి భగత్ సింగ్ అని తెలిపారు. నేడు భగత్ సింగ్ కోరుకున్న సమ సమాజం కాకుండా మతోన్మాద రాజ్యం రావడం ఇలాంటి తరుణంలో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఉత్తరప్రదేశ్లో మతోన్మాదం తెచ్చరిల్లి మూఢత్వం పెరిగిపోయి రెండు సంవత్సరాల విద్యార్థిని ఉపాధ్యాయులే నరబలి ఇవ్వడం సమాజానికి సిగ్గుచేటని ఈ సందర్భంగా పేర్కొన్నారు . ఈ తరుణంలో యువకులు విద్యార్థులు శాస్త్రీయ విద్యా విధానం కోసం, శాస్త్రీయబద్ధంగా బ్రతకడం కోసం మతఉన్మాదానికి, మూఢత్వానికి వ్యతిరేకంగా పోరాడినప్పుడే భగత్ సింగ్ కి నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నాయకులు మదన్ మోహన్ రెడ్డి, సూర్య వర్ధన్, చరణ్, సురేష్, అశోక్, కుమార్ , తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్,గుర్రం జాషువా జయంతి వేడుకలు

## సర్పంచ్ జంబ్ సూర్యనారాయణ



రాజంపేట/ నందలూరు. సెప్టెంబర్.28 (తరుణం ప్రతినిధి) స్వాతంత్ర సమరయోధుడు భగత్ సింగ్. నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగిందని నాగిరెడ్డిపల్లి సర్పంచ్ జంబు సూర్యనారాయణ అన్నారు . శనివారం నాగిరెడ్డిపల్లి గ్రామపంచాయతీ లోని రోడ్లు భవ నాల అతిథి గృహం వద్ద నందలూరు మండల సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ జంబు సూర్యనారాయణ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్. మహాకవి గుర్రం జాషువా చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ తన 13వ ఏట నుండే స్వాతంత్ర ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటూ తెల్లదొరల గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన మహావీరుడు భగత్ సింగ్ అన్నారు. నా ప్రాణం నా జీవితం దేశం కే అంకితం అంటూ అప్పట్లోనే ఆయన ప్రకటించి దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చే రగని ముద్ర వేసుకున్నారు. అలాంటి మహావీరుని అందరం ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. మహాకవి గుర్రం జాషువా తన రచనలతో మూఢవిశ్వాసాలను పారదోలి దళితుల్లో చైతన్యం తీసుకువచ్చిన మహా కవిగా పేరు పొందడం జరిగిందన్నారు. ఆయన రచనలతో దేశంలో అనేక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన మహాకవిగా పేరు పొందారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ వక్ఫ్ బోర్డ్ కార్యదర్శి సయ్యద్ అమీర్, నందలూరు సర్పంచ్ మోడపోతుల రాము, టిడిపి నాయకులు షేక్. మౌలా, మట్టి బాబు, దండు నాగేశ్వరరావు, త్యాగరాజు, తుమ్మది శివకుమార్, శివ నరసింహులు, చంగల్ రాయుడు, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి విద్యాసంస్థల మన జిల్లాలో ఉండటం మనకెంతో గర్వకారణం

## ప్రపంచ పర్యాటక దినోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న -కలెక్టర్ ఆనంద్



నెల్లూరు, సెప్టెంబర్ 28(తరణం బ్యూరో )పర్యాటక రంగంలో ఉన్న మెరుగైన ఉద్యోగ ఉపాధి అవకాశాలను విద్యార్థులు అందిపుచ్చుకోవాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పిలుపునిచ్చారు. వెంకటాచలం మండలం గొలగమూడి సమీపంలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం, ట్రావెల్ మేనేజ్మెంట్ విద్యాసంస్థలో ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ.. జాతీయ స్థాయి విద్యాసంస్థ మన జిల్లాలో ఉండడం మనకెంతో గర్వకారణమన్నారు. దేశవ్యాప్తంగా పర్యాటక రంగంలో విద్యార్థులకు మెండుగా ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్రాలు, దేశాల మధ్య సత్సంబంధాలు మెరుగుపడటంలో పర్యాటక రంగానిది ప్రధాన భూమికగా కలెక్టర్ చెప్పారు. మన జిల్లాలో సుమారు వంద సంవత్సరాల పైబడిన చరిత్ర గల కలెక్టరేట్ భవనం, బారాషహీద్ దర్గా, జిల్లా గ్రంథాలయం మొదలైన అనేక పురాతన భవనాలు ఉన్నాయని, ఇలాంటి చారిత్రాత్మక, పర్యాటక ప్రదేశాలను



విద్యార్థులందరూ సందర్శించాలని ఈ సందర్భంగా కలెక్టర్ పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు పర్యాటక రంగం గొప్పతనం తెలిసేలా జిల్లాలోని చారిత్రాత్మక, ఆధ్యాత్మిక ప్రదేశాల ప్రాధాన్యత తెలిసేలా డాక్యుమెంట్లను తయారుచేసి సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసేలా చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఈ జాతీయ విద్యాసంస్థ ద్వారా ఒప్పందాలు కుదుర్చుకుని జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధికి కృషి చేస్తామని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులకు వృత్తి నైపుణ్యాలను ఈ విద్యాసంస్థ ద్వారా మరింత మెరుగుపరిచేందుకు చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ చెప్పారు. మంచి ఉద్యోగ అవకాశాలు ఉన్న ఈ పర్యాటక విద్యా సంస్థ గురించి ప్రతి ఒక్కరికి తెలిసేలా అవగాహన కల్పించాలని విద్యార్థులకు సూచించారు.దేశవ్యాప్తంగా ఉన్న వివిధ రాష్ట్రాల నుంచి ఈ విద్యాసంస్థలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులతో కలెక్టర్ మమేకమయ్యారు. జిల్లాలో తాము సందర్శించిన ఆధ్యాత్మిక, చారిత్రాత్మక, సాంప్రదాయక ప్రదేశాలపై ఒక డాక్యుమెంట్ తయారు చేసి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు చేరువ చేయాలని సూచించారు. ఈ రంగంలో ఉన్న ఉపాధి ఉద్యోగ అవకాశాలపై తమ తోటి విద్యార్థులకు విస్తృతంగా అవగాహన కల్పించి, పర్యాటక రంగం వైపు ఆకర్షితులయ్యేలా చూడాలని సూచించారు. అనంతరం విద్యార్థులందరూ కలెక్టర్ తో ఆటోగ్రాఫర్ తీసుకుని, గ్రూప్ ఫొటోలు దిగారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఇనిస్ట్యూట్ నోడల్ అధికారి సంజీవరెడ్డి, కోఆర్డినేటర్ శరవనణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ అభిలాష్, జిల్లా టూరిజం అధికారి శ్రీనివాసరావు, తాసిల్దార్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామిఆలయంలోజనసేన ఆధ్వర్యంలోఆలయ శుద్ధి కార్యక్రమం లో పాల్గొన్న మండల ఇన్చార్జి పవన్ కుమార్



లక్కిరెడ్డిపల్లి, సెప్టెంబర్, 28 తరణం విలేఖరి తిరుమలలో లడ్డు అపవిత్రమైన కారణంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఆలయ శుద్ధి కార్యక్రమం రాష్ట్ర మొత్తంలో ఏడు రోజులు పాటు జరపాలని జనసేన నిర్ణయించిన కారణంగా నిన్నటి రోజున నిమ్మనపల్లి పవన్ కుమార్ కుటమి నాయకులందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు మిత్ర ధర్మం పాటిస్తూ టిడిపి నాయకులు, కార్యకర్తలుబిజెపి నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసి శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని, నీటితో శుద్ధి చేసి పసుపు నీళ్లు చల్లి అలాగే స్వామివారి ప్రతిమ ముందు అందరూ మోకరిల్లి స్వామి జరిగినటువంటి తప్పుకు మమ్మల్ని అందరినీ మన్నించాలని రాష్ట్రమంతా ప్రజలు సుభిక్షంగా జీవించాలని ఆయన వేడుకున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల యువ నాయకుడు యనమల మదన్మోహన్, రాజంపేట పార్లమెంట్ డాక్టర్ సెల్ కార్యదర్శి ఎస్ ఎం డి షఫీ నాయక్, టిడిపి ప్రచార కార్యదర్శియనమల విశ్వనాథ్, బిజెపి మండల నాయకుడు, కొండూరు వెంకటరామరాజు, ఆదిమూలం రెడ్డి శేఖర్, గంటా వెంకటకృష్ణ, కడియాల ప్రసాద్, గంగిశెట్టి, భాస్కర్, బాలకృష్ణ,కట్టమీద ఆంజనేయులు, పృధ్వి, హేమంత్, రౌతు శంకర్ మరియు భక్తులు పాల్గొన్నారు

# బదిలీపై వెళ్లిన యస్ఐ విద్యాసాగర్ కు ఘన సన్మానం

బ్రహ్మంగారి మఠం, సెప్టెంబర్ 28(తరణం విలేఖరి):పోలీసు స్టేషన్ లో యస్ఐగా సుమారు సంవత్సరం పాటు విధులు నిర్వర్తించిన యస్ఐ విద్యాసాగర్ కు మరియు 5 సంవత్సరాలు విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుళ్లు వెంకటన్న, సుబ్బరాయుడు, పోలీసు నరసింహ కు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సన్మాన కార్యక్రమంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న విద్యాసాగర్ గతంలో ఫ్లడ్ వాటర్ మైలవరం డ్యాము నుంచి తాళ్ల పొద్దుటూరుకు రావడంతో అక్కడే విధులు విద్యాసాగర్ తాళ్ల పొద్దుటూరులో పోలీసు స్టేషన్ ను కట్టించడం జరిగింది. నేను అక్కడ పనిచేసేటప్పుడు విద్యాసాగర్ గురించి చాలా సేవా కార్యక్రమాలు చేశారని, ప్రజలతో మమేకమై విధులు నిర్వర్తించారని ఫ్రెండ్లీ పోలీసుగా ముద్ర వేసుకున్నారని ఆయన గురించి చెప్పుకుంటే పోతే చాలా ఉన్నాయన్నారు. ఈ సమావేశంలో టీడీపీ మండలాధ్యక్షులు చెన్నుపల్లె సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఏ సమయంలో అయినా ఫోన్ చేస్తే ఆయన లేకపోయినా కూడా పోలీసులను పంపి సమస్యను పరిష్కరించేవారని అన్ని పార్టీల వారితో మమేకమై మంచిగా మెలిగే వారని, పోలీసు సిబ్బంది యస్ఐ విద్యాసాగర్ ను , హెడ్ కానిస్టేబుల్ ను, నరసింహ ను తన సేవల గురించి కొనియాడారు. టీడీపీ సీనియర్ నాయకులు పోలిరెడ్డి మాట్లాడుతూ బదిలీలు అనేవి ప్రతి అధికారికి సర్వ సాధారణమని ఒక ఫ్రెండ్లి పోలీసుగా ప్రజలతో ఎలా మెలిగారో అక్కడ కూడా అలాగే మెలిగి మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. శ్రీయపురెడ్డి శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ యస్ఐ విద్యాసాగర్ విధులు నిర్వహించే సమయంలో లా అండ్ ఆర్డర్ ను చాలా చక్కగా నిర్వర్తించేవారని ఏ సమయంలో అయినా ఫోన్ చేసి సమస్య ఉందంటే వెంటనే పరిష్కరించేవారని, ప్రజలతో, పోలీసు సిబ్బందితో





మమేకమై విధులు నిర్వహించారని, బదిలీపై వెళ్లిన కొండాపురం లో కూడా అలాగే ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన మండల టిడిపి నాయకులు



సిద్దవటం సెప్టెంబర్ 28(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడును సిద్ధవటం మండల టిడిపి నాయకులు శనివారం రాష్ట్ర పార్టీ కార్యాలయం నందు కలిసి పలు మండల సమస్యలను వివరించడం జరిగింది. అలాగే తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం నందు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు కలిసి పలు మండల సమస్యలను వివరించడం జరిగింది. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు శనివారపు మోహన్ రెడ్డి,క్లస్టర్ ఇంచార్జ్ నాయకులు దశరథ రామానాయుడు, శ్రీనివాసులు నాయుడు,పెద్దపల్లి సర్పంచ్ ప్రతినిధి తుర్రా ప్రతాప్ నాయుడు,బొడ్డే వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

29.09_Thur-Tharanam 1-8.qxd 9/28/2024 6:08 PM Page 4



# మిట్స్ ప్రొఫెసర్ ఏం కిరణ్ కుమార్ కు పీహెచ్‌డీ పట్టా

### కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి యువరాజ్



మదనపల్లి సెప్టెంబర్ 28, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :అంగళు మిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ – డేటా సైన్స్ విభాగం లో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న ఏం. కిరణ్ కుమార్ కు వెల్లూరు లోని వెల్లూర్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ లో స్కూల్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం నుంచి పీహెచ్‌డీ పట్టా లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్ తెలిపారు. ఆటోమేటెడ్ లూంగ్ నోబుల్ క్లాసిఫికేషన్ త్రో డీప్ లెర్నింగ్ అప్రోచెస్ విత్ ఆప్టిమైజషన్ టెక్నిక్స్ పై అక్కడే పనిచేస్తున్న ప్రొఫెసర్ డాక్టర్ ఆంథోనిరాజ్ ఎ పర్యవేక్షణలో చేసిన పరిశోధనకు గాను డాక్టరేట్ ను అందించినట్లు ఆయన వివరించారు. ఏం. కిరణ్ కుమార్ ను కరెస్పాండంట్ డాక్టర్ యెన్. విజయ భాస్కర్ చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. యువరాజ్, విభాగాధిపతి డాక్టర్ కుసుమ లు అభినందనలు తెలియజేశారు.

# భగత్ సింగ్ యువత కు ఆదర్శం

### 117 వ జయంతి లో
### ఐటియుసి నాయకులు జి.కృష్ణమూర్తి

మదనపల్లి సెప్టెంబర్ 28, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :భగత్ సింగ్ ను యువత ఆదర్శం గా తీసుకొని ముందుకు సాగాలని ఐటియుసి నాయకులు జి.కృష్ణమూర్తి పిలుపు నిచ్చారు. శనివారం స్థానిక వైయస్ఆర్ కాలనీ లో భగత్ సింగ్ యువత అధ్వర్యంలో భగత్ సింగ్ 117 వ జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన జి.కృష్ణమూర్తి భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాల వేసి ఘణ నివాళులు అర్పించారు. అనంతరం జి.కృష్ణమూర్తి మట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్య వాదం లో న్యాయానికి చోటు లేదని బానిసలకు ఊపిరి తీసుకునే స్వేచ్ఛ కూడా వారు ఇవ్వ లేదన్నారు. ప్రజలను అనచి వేయాలని, దోచు కోవాలని హతమార్చాలని అనేక చట్టాలను తీసుకొచ్చి ప్రజలు గల మెత్తకుండా చేశారన్నారు. ఈ పరిస్థితిలో ప్రజలకు త్యాగం మాత్రమే మనల్ని అనిచి వేత నుండి రక్షించుకోగలమని దేశం కోసం 23 వ ఏడాది లోనే ప్రాణాలు అర్పించిన యువ నాయకుడు భగత్ సింగ్ అని అన్నారు. యువత ఆయన అడుగుజాడల్లో



నడుచుకుని సన్మార్గంలో దేశ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో భగత్ సింగ్ యువత మురళి, కిరణ్ కుమార్, హరీష్, కౌషిక్, మాధవ, శ్రీ హరి లు పాల్గొనారు.

# అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు

### ఎంపీడీవో శివకుమార్



నెల్లూరు సెప్టెంబర్ 28(తరణం బ్యూరో )అసంపూర్తిగా ఉన్న ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎంపిడివో శివకుమార్ తెలిపారు.మన ఇల్లు,మన గౌరవం కార్యక్రమంలో భాగంగా సైదాపురం సమీపంలో ఉన్న లే అవుట్ ను ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు.సైదాపురం సమీపంలో పేదలకు కేటాయించిన లే అవుట్ ను ఎంపిడివో శివకుమార్.. సిబ్బందితో కలిసి



పరిశీలించారు. మన ఇల్లు. మన గౌరవం కార్యక్రమంలో భాగంగా ఇంటి నిర్మాణాలు ఏ స్థాయిలో ఉన్నాయో పరిశీలించారు. ఇంకనూ నిర్మాణాలు ఎందుకు మొదలు పెట్టలేదో లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎంపిడివో శివకుమార్ మాట్లాడుతూ.. పేదలకు కేటాయించిన ఇంటి స్థలాల్లో ఇంటి నిర్మాణాలు పూర్తయ్యేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. మండల స్థాయిలో కమిటీ ఏర్పాటు చేశామని,ఆ కమిటీ సభ్యులు నిరంతరం నిర్మాణాలపై ద్రుష్టి సారిస్తారన్నారు. గిరిజనులు ఇంటి నిర్మాణాలు పూర్తి చేసేందుకు ఐ.టి.డి.ఎ కింద నిధులు కేటాయించేలా చూస్తామని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

# హత్య...ఆత్మహత్య

### -వీరంపల్లి క్రాస్ రోడ్డు వద్ద బస్సు షెల్టర్ లో గుర్తు తెలియని వ్యక్తి మృతి



నెల్లూరు సెప్టెంబర్ 28(తరణం బ్యూరో )మనుబోలు సమీపంలోని వీరంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న బస్సెల్టర్ వద్ద ఓ యువకుడు మృతి చెందాడు. మృతుడు అనారోగ్యంతో మృతి చెందాడా.. ఆత్మహత్యకు పాల్పడ్డాడా అన్న వివరాలు తెలియరాలేదు.ఈ మేరకు మృతదేహాన్ని సీఐ రాంబాబు,ఎస్ఐ రాకేష్ పరిశీలించారు.మనుబోలు సమీపంలోని వీరంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఉన్న బస్సెల్టర్ లో సుమారు (35) సంవత్సరాలు కలిగిన యువకుడు మృతి చెందాడు. ఇది గుర్తించిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలికి సీఐ రాంబాబు, ఎస్ఐ రాకేష్ సిబ్బందితో చేరుకుని ఆనవాలు కోసం ప్రయత్నించారు. అనారోగ్యంతో మృతి చెందాడా.. లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడా అన్న వివరాలు తెలియాల్సి ఉంది. మృతుడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. శవ పంచనామా నిమిత్తం మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించడానికి ఇంకెన్ని ప్రభుత్వాలు మారాలి

### అండగా నిలబడే వారికే మద్దతు
### వాల్మీకుల ఎదుగుదలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సహకరించాలి
### వాల్మీకి మహాసేన వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తరాశి హరిక్రిష్ణ డిమాండ్

మదనపల్లి సెప్టెంబర్ 28, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఐదేళ్ళకు ఒక సారి ప్రభుత్వాలు మారుతున్నాయే తప్ప వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చోటు కల్పించడంలో మాత్రం ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని వాల్మీకి మహాసేన వర్కింగ్ ప్రెసిడెంట్ ముత్తరాశి హరిక్రిష్ణ విమర్శించారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వాల్మీకి మహాసేన నాయకులతో కలసి ముత్త రాశి హరిక్రిష్ణ మాట్లాడుతూ యావత్ భారతదేశంలో వాల్మీకులను ఎస్టీ, ఎస్సీ లుగా గుర్తింపు ఇచ్చి ప్రభుత్వ సౌకర్యాలు కల్పించడం జరుగు తోందని వివరించారు. రాష్ట్రంలో రాజకీయ లబ్ది కోసం పాలకులు వాల్మీకులను విభజించి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. ఎన్ని పోరాటాలు చేసిన పాలకులు స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో సత్యపాల్ కమిటీ ద్వారా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరుస్తామని ఇచ్చిన హామికి కట్టుబడి ఎలాంటి నిబంధనలు లేకుండా ఎస్టీ జాబితాలో చోటు కల్పించాలని డిమాండ్ చేశారు. ఇకపై ఎవరైతే వాల్మీకులకు అండగా నిలుస్తారో వారికే సంపూర్ణ మద్దతు ఇవ్వాలని పిలుపు నిచ్చారు. వాల్మీకులకు కూటమి ప్రభుత్వం న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మంత్రి పదవులు ఇవ్వడం తోపాటు నామినేటెడ్




పదవులలోనూ వాల్మీకులకు అధిక బాగం కేటాయించాలని కోరారు. అభివృద్ధికి దూరంగా ఉన్న వాల్మీకుల సామాజిక, ఆర్థిక ఎదుగుదలకు చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం కృషి చేయా లన్నారు.వృత్తి పరంగా ఎలాంటి ఆధారం లేక తీవ్ర ఇబ్బందులలో వున్న వాల్మీకులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సుదర్శన్ బాబు, వాల్మీకి నాయకులు బొగ్గిటి క్రిష్ణమూర్తి, వేణుగోపాల్, రామాచార్ల పల్లి విజయ్, చిప్పిలి చంద్రయప్ప, జిల్లా నాయకులు మిద్దింటి రవి, రాగిమాకులపల్లి శీన లు పాల్గొన్నారు.

# తాత్కాలిక కోర్టు భవనాన్ని పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



కమలాపురం సెప్టెంబర్ 28 (తరణంవిలేఖరి)కమలాపురం లో తాత్కాలికంగా తీసుకున్న నూతన సబ్ ట్రెజరీ కార్యాలయ భవనంలో కోర్టుకు అవసరమైన విధంగా భవనాన్ని సిద్ధం చేయించాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి స్థానిక కోర్టు సిబ్బందికి, న్యాయవాదులకు సూచించారు. శనివారం జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీదేవి, కమలాపురం కోర్టు జూనియర్ సివిల్ జడ్జి లావణ్య తాత్కాలిక భవనాన్ని పరిశీలించారు. ప్రస్తుతం నిర్వహిస్తున్న కోర్టు భవనం శిథిలావస్థకు చేరినందున తాత్కాలిక కోర్టు భవనంలోకి మారేందుకు గాను పంపిన నివేదిక మేరకు హైకోర్టు ఉత్తర్వులు మంజూరు అయ్యాయని న్యాయవాదులు వెల్లడించారు. అక్టోబర్ 25 తేదీ లోపు తాత్కాలిక భవనంలోకి మార్చడం జరుగుతుందన్నారు. నూతనం కోర్టు భవనం మంజూరు అయిందని, నిర్మాణంపూర్తి అయిన వెంటనే మార్చనున్నట్లు తెలిపారు. తాత్కాలిక భవనాన్ని పరిశీలించే కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా భగత్ సింగ్ 117 జయంతి వేడుకలు

రాజంపేట. సెప్టెంబర్.28 (తరణం ప్రతినిధి) స్వాతంత్ర సమరయోధుడు షాహిద్ భగత్ సింగ్ జయంతి వేడుకలను ఘనంగా రాజంపేటలోని నలంద జూనియర్ కళాశాలలో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుబ్బరాయుడు,పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర ఉపాధ్యాయులు కలిసి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షుడు నేతి నాగేశ్వర మాట్లాడుతూ భగత్ సింగ్ తన చిన్ననాటి నుండే స్వాతంత్ర ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటూ తెల్లదొరల గుండెల్లో రైళ్లు పరిగెత్తించా దని నా ప్రాణం నా జీవితం దేశంకే అంకితం నా నెత్తురు వృధా కాదు అంటూ అప్పట్లోనే ఆయన దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా చేరగని ముద్ర వేసుకున్నారన్నారు . కార్మిక వివాదాల బిల్లులకు ఢిల్లీ అసెంబ్లీలో చట్టాలుగా చేస్తున్న సమయంలో భగత్ సింగ్ పొగ బాంబులు వేసి కరపత్రాలు చల్లుతూ ఉపన్యాసాలు చేశారని,ఇంక్విలాబ్ జిందాబాద్, సామ్రాజ్యవాదం నశించాలి అని బిగ్గరగా నినదీస్తూ యువతలో చైతన్య స్ఫూర్తి నింపి, యావత్ భారతదేశ యువతను ఉత్తేజపరిచి దేశ స్వాతంత్రం కోసం జరిగే స్వాతంత్ర్య ఉద్యమ పోరాటంలో యువతను భాగస్వామ్యం చేయడంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ప్రధాన పాత్ర పోషించారని తెలిపారు. బ్రిటీష్ సామ్రాజ్యవాదులు అంతర్జాతీయ నియమాలను తుంగలో తొక్కి విప్లవ వీరుడు సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులను ఉరితీసే ముందు ఉరికొయ్యలను సైతం వారు ముద్దాడారని కొనియాడారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, దోపిడీ, పీడన లేని సమాజం కోసం ఉరికంబం ఎక్కి దేశం కోసం తమ ప్రాణాలు అర్పించిన షహీద్ భగత్ సింగ్,




రాజ్ గురు, సుఖ్ దేవ్ లు మరణించరాని, వారి అమరత్వాన్ని, పోరాట స్ఫూర్తిని నేటి యువత, విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. భగత్ సింగ్ స్ఫూర్తితో విద్యార్థి యువతరం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.కళాశాల ప్రిన్సిపల్ సుబ్బరాయుడు మాట్లాడుతూనేటి యువతరం అంత ఇలాంటి ఒక గొప్ప నాయకుడిని మరిచారని దేశంలో ఉన్న ప్రజలందరికీ స్వతంత్రం లభించింది అంటే ప్రధాన నాయకుడిగా భగత్ సింగ్ అని చెప్పారు. ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో భగత్ సింగ్ కార్యక్రమాలు నిర్వహించడం సంతోషంగా ఉందని విద్యార్థులతో తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు పట్టణ కమిటీ సభ్యుడు రామ్ చరణ్, నాయకులు జహీర్, గుల్ డీప్, యాగ్నేష్, శివారెడ్డి, శివనాథ్ మరియు ఉపాధ్యాయలు మహేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీ బాలికల వసతి గృహం తనిఖీ, సౌకర్యాలు అదించాలి

## కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాలు






నిర్మల్ సెప్టెంబర్28(తరణం బ్యూరో ) ప్రభుత్వ వసతి గృహ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రాత్రి లక్ష్మణచందా మండల కేంద్రంలోని కేజీబీవీ బాలికల వసతి గృహాన్ని ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వసతి గృహ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. రాత్రి వేళల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వంట గదిని పరిశీలించి విద్యార్థులకు మెనూ ప్రకారం పోషకాలతో కూడిన భోజనాన్ని అందించాలని, వంటకు నాణ్యమైన వస్తువులు, కూరగాయలను మాత్రమే వినియోగించాలన్నారు. విద్యార్థులకు వండిన ఆహారాన్ని రుచి చూశారు. గణితం సబ్జెక్టును విద్యార్థులకు బోధించి, సబ్జెక్టులో గల మెలుకువలను విద్యార్థులకు నేర్పించారు. సౌర కుటుంబం గురించి విద్యార్థులను ప్రశ్నలు అడిగి జవాబులు రాబట్టారు. వంటగది, స్టోర్ రూమ్, మరుగుదొడ్లు, రీడింగ్ రూమ్ లు, విద్యార్థుల వసతి గదులను పరిశీలించారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు వచ్చినా వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. విద్యార్థులంతా వ్యక్తిగత పరిశుభ్రతను పాటిస్తూ, పరిసరాల పరిశుభ్రతకై ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. రోజూ వారి జీవన విధానంలో సరైన సమయ పాలనను పాటించాలన్నారు. జీవితంలో విద్యతోపాటు క్రీడలకు కూడా ప్రాధాన్యతను ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ జానకి, లక్ష్మణచందా ఎంపీడీవో రాధ,ఎంపీఓ అమీర్ ఖాన్, సలోమి కరుణ, ఎఫ్ఏఓ పద్మ, ప్రధానోపాధ్యాయులు నవిత, ఉపాధ్యాయులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వరల్డ్ విజన్ ఇండియా

## ఎన్ జి వో ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




నిర్మల్ సెప్టెంబర్ 28(తరణం బ్యూరో ) పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్. శనివారం ఉదయం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో 'వరల్డ్ విజన్ ఇండియా' ఎన్జీవో సంస్థ ఆధ్వర్యంలో రాఘవేంద్ర పబ్లికేషన్స్ పదవ తరగతి స్టడీ మెటీరియల్ ను కలెక్టర్ విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరల్డ్ విజన్ ఇండియా ఎన్జీవో సంస్థ అందజేసిన స్టడీ మెటీరియల్ విద్యార్థులు బోర్డు పరీక్షలకు సిద్ధం కావడానికి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. లక్ష్మణచందా మండలంలోని ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న 364 మంది పదవ తరగతి విద్యార్థులకు సరిపడినన్ని పుస్తకాలు ఏరియా డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా అందించినట్లు తెలిపారు. విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను అందజేసిన వరల్డ్ విజన్ ఇండియా ఎన్జీవో సంస్థ ప్రతినిధులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణకు మరిన్ని ఎన్జీవో సంస్థలు ముందుకు రావాలని సూచించారు. విద్యార్థులు ఈ స్టడీ మెటీరియల్ వినియోగించుకొని పరీక్షలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈఓ రవీందర్ రెడ్డి, ఎన్జీవో ప్రోగ్రాం అధికారి వై.బ్రహ్మన్న, ఎన్జీవో ప్రతినిధులు అంబేద్కర్, హంగమన్న, ఎస్ ఆర్ పబ్లికేషన్స్ ప్రతినిధి సాయినాథ్, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ మున్సిపాలిటీ సాధారణ సమావేశం పనుల పై చర్చ

ఖానాపూర్ సెప్టెంబర్ 28(తరణం బ్యూరో )ఖానాపూర్ పట్టణంలోని పురపాలక సంఘం కార్యాలయంలో శనివారం మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం అధ్యక్షతనజరిగింది ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ఖానాపూర్ పట్టణంలోని ఉద్యానవనం మున్సిపాలిటీ పార్కులో ఏపుగా పెరిగిన మొక్కలను డిజైన్ గ్రాస్ కటింగ్ చేయించుట, పార్కులో ఉన్న ఓపెన్ జిమ్ పరికరాలను మరమ్మతులు. పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో నూతన పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించుట, డంపింగ్ యార్డ్ లో నిండిన తడి,పొడి చెత్తను వేరుచేసి పొడి చెత్తను అమ్మగా వచ్చే డబ్బులను మున్సిపాలిటీ అభివృద్ధికి ఉపయోగిస్తున్నామనితెలిపారు ఈ సమస్యల పైన సాధారణ సర్వసభ సమావేశం ఏర్పాటు చేశామని అన్నారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కావలి సంతోష్ కౌన్సిలర్స్ కారింగుల సంకీర్తన సుమన్ జన్నారపు విజయ లక్ష్మి శంకర్ నాయిని స్రవంతి సంతోష్ ,పరిమి లత సురేష్ కిషోర్ నాయక్ అబ్దుల్ ఖలీల్ కుర్మా శ్రీనివాస్ కో ఆప్షన్ సభ్యులు బందారి కిషోర్ మున్సిపల్ కమిషనర్ మనోహర్ మున్సిపాలిటీ అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారుసమావేశం లో చేర్చించిన ఆశల అభివృద్ధి పనులు ప్రారంభిస్తున్నట్లు సభ్యులు ఏకీభవించారు



# ఖానాపూర్ పట్టణంలో 6,7వార్డుల్లో సబ్సిడీ పత్రాల అందజేత



ఖానాపూర్ సెప్టెంబర్ 28(తరణం బ్యూరో )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినట ఆరు గ్యారంటీలలో కార్యక్రమం లొ కేవలం 500రూపాయలకి ఎల్పిజి గ్యాస్ సిలిండర్ ను అందిస్తున్న సబ్సిడీ పత్రాలను నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణంలోని ఆరు ఏడు వార్డుల్లో సంబంధిత కౌన్సిలర్లు అఫ్రిన్ బేగం అమనుల్ల ఖాన్, కిషోర్ నాయక్ తో కలిసి లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ రాజరాసత్యం అందచేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ప్రజాపాలన ద్వారా అన్ని ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసుకువెళ్లి అందజేస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని అన్నారు ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సహకారంతో పట్టణ మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు బందారి కిషోర్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్ నాయకులు శేషాద్రి, నయిం, కుర్ షిత్ ఖాన్,జియా, వహబ్ వొద్దిన్, గణి, ముబిన్,జియా, పేరోజ్,కాలనీ ఆరు ఏడు వార్డుల వాసులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కేశవ నగర్, గౌలిదొడ్డిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించినగచ్చిబౌలి డివిజన్ కార్పొరేటం

## గంగాధర్ రెడ్డి



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని గచ్చిబౌలి డివిజన్ పరిధిలో గల కేశవనగర్, గౌలిదొడ్డి లో 50 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం కాలనీ వాసులతో కలిసి పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ..కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సిసిరోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు, కాంట్రాక్టర్ కు సూచించారు. డివిజన్ పరిధిలో ఏ సమస్య ఉన్న తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరిస్తున్నట్లు వారు తెలిపారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు.ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ ఉపాధ్యక్షులు తిరుపతి, సీనియర్ నాయకులు భిక్షపతి, శేఖర్, బాలకృష్ణ, హనుమంతు, గణేష్, సుమన్ ప్రసాద్, శ్రీను, రాజు, గోవింద, నగేష్, ఆనంద్, సుధాకర్, బాలయ్య, యాదయ్య, ఎల్లమ్మ, పద్మ, వర్క్ ఇన్స్పెక్టర్ లక్ష్మణ్, స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన కమిటీని అభినందించిన..కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (తరణం ప్రతినిధి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హైదర్ నగర్ డివిజన్ పరిధిలో గల శాతవాహన నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నికైన నూతన కార్యవర్గం సభ్యులు హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావుని మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు కార్యవర్గ సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ.. నూతన కార్యవర్గ సభ్యులకు ముందుగా నా అభినందనలు, హైదర్ నగర్ లో చేపట్టిన అభివృద్ధిని కొనసాగింపుగా రానున్న రోజుల్లో మరింత అభివృద్ధిని చేపడతా మన్నారు. హెచ్ ఎం టి, శాతవాహన నగర్ కాలనీ అభివృద్ధి కొరకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఎం టి శాతవాహన నగర్ కాలనీ నూతన కార్యవర్గ సభ్యులు ప్రెసిడెంట్ రత్న ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ బాబు రావు, జనరల్ సెక్రటరీ యాది రెడ్డి, జాయింట్ సెక్రటరీ సిహెచ్.వెంకట్రామ రెడ్డి, ట్రెజరర్ మదన్ మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.వెంకట్ రావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ (స్పోర్ట్స్, కల్చర్) రామనాధం, జోనల్ ఎగ్జిక్యూటివ్ ఏకేఏస్ఆర్ చౌదరి, జోనల్ ఎగ్జిక్యూటివ్ బి.బసవ లింగయ్య, జోనల్ ఎగ్జిక్యూటివ్ సీ.శంకర్ రావు, జోనల్ ఎగ్జిక్యూటివ్ డి.ఏ.ప్రకాష్, కాలనీ వాసులు రామ కోటేశ్వర రావు, లోకనాథ రావు, తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా' భయంతో బుచ్చమ్మ అనే మహిళ ఆత్మహత్య



శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (తరణం ప్రతినిధి):రామాలయం సమీపంలోని యాదవ్ బస్తీలోని కట్టడాలను కూల్చడంలో 'హైడ్రా'కు భయపడి ఓ మహిళ ఆత్మహత్య చేసుకుంది. తమ కట్టడాలను కూల్చివేస్తారనే బెంగతో ఉరేసుకుంది. కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. కూకట్ పల్లి రామాలయం సమీపంలోని యాదవబస్తీలో గుర్రంపల్లి బుచ్చమ్మ (56), శివయ్య యాదవ్ దంపతులు నివాసముంటున్నారు. కూకట్ పల్లి నల్లచెరువు పరిధిలోని 16 కట్టడాలను 'హైడ్రా' అధికారులు ఈ నెల 22న కూల్చివేయగా..వాటి ఎదురుగానే బుచ్చమ్మ, శివయ్య దంపతులకు రెండు ఇళ్లు, ఓ షెడ్డు ఉన్నాయి. ఈ మూడింటిని వారు తమ ముగ్గురు కుమార్తెలకు రాసి ఇచ్చారు. అయితే అధికారులు నల్లచెరువులోని కట్టడాలను కూల్చివేసినప్పటి నుంచి బుచ్చమ్మ దిగులుగా ఉంటున్నారు. తమ కుమార్తెలకు రాసిచ్చిన ఇళ్లు, షెడ్డును కూడా కూలుస్తారేమో నని అందరితో చెబుతూ ఆందోళన చెందుతుండేది. ఈ క్రమంలో శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు కుమార్తె సరిత తెలిపారు. ఈ ఘటనపై కూకట్ పల్లి ఎస్సై దీక్షిత కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. బుచ్చమ్మ ఆత్మహత్యకు, హైడ్రా కార్యకలాపాలకు ఎటువంటి సంబంధం లేదని కమిషనర్ రంగనాథ్ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఓటర్ లిస్ట్ జాబితా లు రెడీ

ఖానాపూర్ సెప్టెంబర్ 28(తరణం బ్యూరో )కొత్త ఓటర్ లిస్టు జాబితా లను ఖానాపూర్ పట్టణంలోని అన్ని వార్డుల్లో మండలం లోని అన్ని గ్రామ పంచాయతీ గ్రామాల్లోనూ సిద్ధం చేసినట్లు మండల అభివృద్ధి అధికారి సునీత మండల పరిషత్ అధికారి చిక్యాల రత్నాకర్ రావు తెలిపారు ఈ మేరకు తుది జాబితాలను పూర్తిచేశామని తెలిపారు అక్షయపాలలో ఉన్నట్లయితే తెలియజేయాలని కోరారు ఈ కార్యక్రమంలోసూపరిండెంట్ లక్ష్మీ నరసింహ స్వామి సిబ్బంది సాగర్ తదితరులు పాల్గొన్నారు



# స్థానిక సమస్యలను పరిష్కరించాలి

## - రేపు, భావన టౌన్షిప్ అక్రమాలపై కలెక్టర్ కు పిర్యాదు.- లిఅర్ సి పి రాష్ట కార్యదర్శి రవిశంకర్ రెడ్డి




– కడప సెప్టెంబర్ 28 (తరణం విలేకరి),స్థానిక సమస్యలను సంబంధిత ప్రజా ప్రతినిధులకు, అధికారులకు తెలియపరచి, వాటిని పరిష్కరించుకునే దిశగారాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గుర్తించిన సమస్యలను జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే దృష్టికి, అటు తర్వాత నగర మున్సిపల్ కమిషనర్ దృష్టికి, తీసుకపోనున్నామని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆర్ సి పి రాష్ట్ర కార్యాలయం నందు నిర్వహించిన నగర విస్తృత సమావేశం, కామ్రేడ్ మడగలం ప్రసాద్ అధ్యక్షతన నిర్వహించామని, ఇందులో ప్రధాన అంశాలు భావన టౌన్షిప్ అక్రమాలు, నగరంలోని స్థానిక సమస్యలను కలెక్టర్, ఎమ్మెల్యే, కమిషనర్ కు వినతులు, పాత కడప దళిత రైతుల భూ సమస్యపై ప్రత్యక్ష పోరాటం, తదితర అంశాలపై చర్చించమానిరవిశంకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కడప నగరంలో ఎన్నో ఏళ్లుగా అనేక సమస్యలను కొట్టుమిట్టాడుతున్నాయని, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు కంటిచూపు చర్యలతోనే కాలమంతా వెళ్ళపుచ్చుతున్నారని, నూతనంగా ఏర్పాటైన కూటమి ప్రభుత్వంలోనైనా స్థానిక సమస్యలు రోడ్లు, డ్రైనేజీ కాలువలు, మంచినీరు, వీధి దీపాలు తదితర మొదలైన సమస్యలను పూర్తిగా పరిష్కరిస్తారని ఆయన కోరారు.పాత కడపలోని దళితుల భూముల సమస్య కొన్ని సంవత్సరాలుగా ఎవరికి పట్టడం లేదని, దీని మీద వందలాది కార్యక్రమాలు నిర్వహించామని, ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ సంబంధిత అధికారులకు వినతి పత్రాల ద్వారా తెలియపరచిన ఆ సమస్య నేటికీ పరిష్కారం కాలేదని ఆయన పెదవి విరిచారు. రానున్న రోజుల్లో దీనికోసం ప్రత్యక్ష పోరాటాలు నిర్వహించనున్నామని ఆయన తెలిపారు.కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సిద్ధిరామయ్య, మక్బూల్ బాషా, నగర కార్యదర్శి వర్గ సభ్యులు, లక్ష్మీదేవి, చాపల సుబ్బరాయుడు, బాల చెన్నయ్య, కాసిం, శ్రీనివాస్ రెడ్డి, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా కార్యదర్శి, గౌరవ అధ్యక్షులు,రాజు, వెంకటేశు, ఓబులేసు, రైతు సంఘం నాయకులు ప్రతాపరెడ్డి, మునిరెడ్డి, నాయకులు రవి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# మైక్రో ఇరిగేషన్ అధికారులు, మైక్రో ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధులతో సమీక్ష

## కలెక్టర్ ఆనంద్



నెల్లూరు సెప్టెంబర్ 28(తరణం బ్యూరో )జిల్లాలో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల పథకం క్రింద జిల్లాకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అధికారులు ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని శంకరన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ నీటిపారుదల పథకం క్రింద ఉ ద్యాన వన పంటలకు మైక్రో ఇరిగేషన్ సౌకర్యం కల్పించడానికి తీసుకోవలసిన చర్యల పై మైక్రో ఇరిగేషన్ అధికారులు మరియు మైక్రో ఇరిగేషన్ కంపెనీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లాలో ఈ సంవత్సరానికి10వేల500 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించడం జరిగింది అన్నారు. అయితే ఇప్పటి వరకు8వేల161 హెక్టార్లల భూములను రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందన్నారు. జిల్లాలో మైక్రో ఇరిగేషన్ అధికారులు 1523 హెక్టార్లలో మైక్రో ఇరిగేషన్ అందించడానికి ప్రాథమిక తనిఖీలు చేపట్టడం జరిగిందని ఆయన చెప్పారు. జిల్లాలో 147 మంది రైతులకు సంబంధించి 240 హెక్టార్లలో ఉద్యాన పంటలకు మైక్రో ఇరిగేషన్ సౌకర్యం అందించ దానికి నాన్ సబ్సిడీ నగదును జమ చేయడం జరిగింది అన్నారు. మైక్రో ఇరిగేషన్ కంపెనీల ప్రతినిధులు ప్రభుత్వంఇచ్చిన లక్ష్యాలను త్వరితగతిని పూర్తి చేయడానికి ప్రణాళికలు తయారు చేయాలని ఆయన అన్నారు. మైక్రో ఇరిగేషన్ కు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్య తరిస్తుందని ఆయన చెప్పారు. సమయం తక్కువ ఉన్నందున మైక్రో ఇరిగేషన్ లక్ష్యాలను పూర్తి చేయడానికి సిద్ధంగా ఉండాలని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, మైక్రో మైక్రో ఇరిగేషన్ కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రోటోకాల్ విస్మరించిన వారిపై చర్యలు తీసుకోవాలి

## టి.ఆర్.ఎస్. నాయకుల డిమాండ్





(మెదక్ జిల్లా) సెప్టెంబర్ 28 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శనివారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మైలారం బాబు, జోగు జీవన్ కుమార్ మాట్లాడుతూ...ప్రభుత్వ కార్యక్రమంలో పార్టీ నాయకులను వేదికపై పిలిస్తే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గం చెరుకు శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వ కార్యక్రమంలో అవకాశం కల్పించిన అధికారులపై చర్యలు తీసుకోవాలన్నారు. చెరుకు శ్రీనివాస్ రెడ్డి3 సార్లు పోటీ చేస్తే కనీసం డిపాజిట్ కూడా దక్కలేదని,ప్రజలే విస్మరించారని,ప్రజల్లో శ్రీనివాస్ రెడ్డికి ఆదరణ లేదని అన్నారు. చెక్కుల పంపిణీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఆపిందన్నారు. ఎం. ఎల్. ఏ. కొత్త ప్రభాకర్ రెడ్డి హైకోర్టులో కేసు వేసి చెక్కులను రిలీజ్ చేసి పేద ప్రజలకు అండగా నిలబడింది టి ఆర్ ఎస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇప్పటికైనా ప్రజలకు అండగా నిలబడండి కానీ మంచి చేస్తున్న మా నాయకులు ఎం. ఎల్. ఏ.కొత్త ప్రభాకర్ రెడ్డి పై బురద చల్లడం మంచిది కాదని డిమాండ్ చేశారు.హైడ్రా పేరుతో ప్రజలను భయాందోళనకు గురి చేస్తే కాంగ్రెస్ నాయకులను ఊరుకునేది లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ నాయకులు ఎండి ముజీబ్ పాష, మండల ప్రధాన కార్యదర్శి భూపతి రాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు రోమాల రాజు, నరేందర్, ఆంజనేయులు, అంజయ్య,తదితరులు పాల్గొన్నారు.

# మహా ప్రసాదం మా నమ్మకం, పరిపాలగుడైన, ప్రజా నాయకుడైన, రాజకీయ నాయకుడైన, ప్రభుత్వ ఉద్యోగస్తుడైన శిక్ష పడాల్సిందే

## లడ్డు కల్తీ పై





శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 28 (తరణం ప్రతినిధి)', శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని కొండాపూర్ డివిజన్ న్యూ హాఫీజ్ పేట్ లో గల ప్రేమ్ నగర్ బి బ్లాక్ నందు హనుమాన్ గుడిలో తిరుమల తిరుపతి లో మహా ప్రసాదమై లడ్డు కల్తీ జరిగినందుకు శనివారం ఆంజనేయస్వామి దేవాలయంలో వెంకటేశ్వర స్వామి నామస్మరణ చేస్తూ క్షమపూర్వక పూజా కార్యక్రమం, సాంఘిక నిరాసన కార్యక్రమాలు జరుపబడ్డాయి. ఈ సందర్భంగా కమిటీ వారు మాట్లాడుతూ..తిరుపతిలో లడ్డు కల్తీ జరిగినందువలన మేము నిరసన కార్యక్రమం తెలిపామని హిందూ సమాజం మొత్తం దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని అన్ని గుడిలలో కల్తీ పదార్థాలు విక్రయిస్తున్నారని, వాటిని అరికట్టే విధంగా ప్రభుత్వాలు చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టి.రామకృష్ణ, బి.రాజు పంతులు, శ్రీనివాస చారి, ఎ. సత్తి బాబు, శ్రీనివాస్, రూపా రెడ్డి, ఎ.లక్ష్మి, టి.రాజేశ్వరి గాయత్రి, భాగ్యలక్ష్మి, జి. లక్ష్మణ్ రెడ్డి, గోపాల కృష్ణ, డి రాజు, ఎ.పవన్ కుమార్, సూరజ్, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

# కుల బహిష్కరణ చేసిన గ్రామాన్ని సందర్శించిన అధికారులు




(మెదక్ జిల్లా) సెప్టెంబర్ 28 (తరణం బ్యూరో)మెదక్ జిల్లా నార్సింగి మండలంలోని వల్లభాపూర్ గ్రామానికి చెందిన బత్తుల లింగయ్య అనే వ్యక్తి కుల బహిష్కరణ చేశారని మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కు ఫిర్యాదు చేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శనివారం బిసి సంక్షేమ అధికారి నాగరాజు గౌడ్ రామాయంపేట సిఐ వెంకటరాజం గౌడ్ స్థానిక ఎస్సై హైమద్ తో కలిసి గ్రామాన్ని సందర్శించారు.ఈ మేరకు బీసీ సంక్షేమ శాఖ అధికారి నాగరాజు గౌడ్ మాట్లాడుతూ గ్రామంలోని అన్ని కులస్తులను మరియు యాదవ కులస్తులందరిని పిలిచి చర్చించడం జరిగిందన్నారు.కుల బహిష్కరణ కంటే ముందు వీరి మధ్య భూ వివాదం ఉందని దాన్ని కొనసాగిస్తూ కులం ప్రస్తావన వచ్చిందని తెలిపారు.ఇట్టి విచారణలో భూమి విషయమే వస్తుంది కానీ కుల బహిష్కరణ మీద ఎలాంటి ఆధారాలు దొరకలేవన్నారు.లింగయ్య కుటుంబ సభ్యులు ఆరోపించిన మాటలను యాదవ కులస్తులు ఒప్పుకోలేదన్నారు.వీరు ఇరువురు కాంప్రమైజ్ అయ్యే విధంగా మాట్లాడారు కానీ ఈరోజు కాంప్రమైజ్ కాలేదని సోమవారం జిల్లా కార్యాలయానికి వచ్చి మాట్లాడుతామని వారు చెప్పారన్నారు.ఎస్సై హైమద్ మాట్లాడుతూ కుల బహిష్కరణ విషయం రాలేదు కావున కులాన్ని ఆ విధంగా వాడుకోవద్దన్నారు.భూ వివాదం ఏదైనా ఉంటే రెవెన్యూ శాఖ చూసుకుంటుందన్నారు.కులాన్ని, గ్రామాన్ని,జిల్లాను బద్నాం చేయొద్దని సూచించారు.దీనికి అందరూ కట్టుబడి ఉన్నామని వారు తెలిపారన్నారు.ఈరోజు జరిపిన విచారణను జిల్లా కలెక్టర్ కు నివేదికను అందజేస్తానని బీసీ సంక్షేమ గౌడ్ తెలిపారు.

# టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి కమిటీ ఎన్నిక



అన్నమయ్యసెప్టెంబర్28(తరణంబ్యూరో ) జిల్లాల కేంద్రంలో రాయచోటిలో పట్టణంలోనిభాను హరి రెసిడెన్సి లోశనివారం రాజంపేట పార్లమెంట్ పరిధిలోని రాజంపేట నియోజకవర్గం, ఒంటిమిట్ట మండలానికి చెందిన పాల ఏకరి కులస్తులు భాను హరి రెసిడెన్సి ఆఫీసు నందు టిడిపి బీసీ సాధికార సమితి పాల ఎకరిలిరాష్ట్ర కన్వీనర్ గురిగింజకుంట శివప్రసాద్ నాయుడు ని ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట నియోజకవర్గము తెలుగుదేశం పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన ఒంటిమిట్ట మండలం చింతరాజు పల్లి గ్రామానికి చెందిన పాల ఏకరి కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసినారు. పాల ఏకరి కులస్తులకు తెలుగుదేశం పార్టీ సముచిత స్థానం కల్పిస్తుంది అని అన్నారు పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన వారికి పార్టీ అండదండలు ఎప్పుడూ ఉంటాయి అన్నారు. ఈ సందర్భంగా ఒంటిమిట్ట మండల కమిటీలను ఏర్పాటు చేశారు. టిడిపిలిబీసీసాధికార సమితి పాలఏకరి ఒంటిమిట్ట మండలాధ్యక్షులు గా గురిగింజ కుంట శివకుమార్ నాయుడు, ఉపాధ్యక్షుడిగా కోటికే ప్రతాప్ లినాయుడు, ప్రధాన కార్యదర్శిగా గురిగింజ కుంట శివకుమార్ నాయుడు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా గురిగింజ కుంట ఆనందకుమార్ నాయుడు ఒంటిమిట్ట అధికార ప్రతినిధిగా కోటికే బ్రహ్మయ్య నాయుడు లనుఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎంపికైన పాల ఏకరి ఒంటిమిట్ట మండలాధ్యక్షులు శివకుమార్ నాయుడు మాట్లాడుతూ మాపై ఎంతో నమ్మకంతో మండల అధ్యక్షునిగా ఎంపిక చేసినందుకు టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురుగించుకుంట శివప్రసాద్ నాయుడుకు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల అధ్యక్షునిగా మండలంలోని ప్రతి పాల ఏకరి కులస్తుల్ని కలుపుకొని పోయి కుల అభివృద్ధి కోసం కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధిని ఎప్పటికీ ఆయన వెంట నడుస్తామని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి టిడిపి ధ్యేయమన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాజంపేట కమిటీ మెంబర్ గురిగింజకుంట రెడ్డి మల్లప్ప నాయుడు, జనసేన నాయకుల రామా శ్రీనివాస్, గురిగింజకుంట రమేష్ నాయుడు, గురిగింజకుంట ప్రేమ సాగర్ నాయుడు, మద్దె నరసింహనాయుడు, మెరుగు నందీశ్వర్ నాయుడు రవీంద్ర, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలను దారి మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్

**వంద రోజుల పాలన నుండి బయట పడేందుకు తిరుమల లడ్డు వివాదం**
**రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వెంకటేశ్వర స్వామి ఆలయం లో పూజలు**
**మదనపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ నిస్సార్ అహమ్మద్**



మదనపల్లి సెప్టెంబర్ 28, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం తమ వైఫల్యాల నుండి ప్రజలను దారి మళ్లించడానికి డైవర్షన్ పాలిటిక్స్ ను నడుపు తొందని వైకాపా మదనపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జ్ నిస్సార్ అహమ్మద్ అన్నారు. శనివారం స్థానిక ప్రసన్న వెంకట రమణ స్వామి ఆలయంలో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులతో కలిసి పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవంద రోజుల పాలన పై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తం అవుతున్న నేపథ్యంలో దాని నుండి బయట పడేందుకు తిరుమల లడ్డు వివాదం తెరపైకి తీసుకువచ్చారని విమర్శి

# పాఠశాల ఆకస్మిక తనిఖీ

**ఎంఈఓ**



ఒంటిమిట్ట సెప్టెంబర్ 28 తరణం విలేఖరి విద్యార్థులలో విద్యా ప్రమాణాలు పెంపొందించాలని, పాఠశాల పరిసరాలను మరింతగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఒంటిమిట్ట ఎంఈఓ డి ప్రభాకర్ అన్నారు. ఆయన ఒంటిమిట్ట మండల పరిధిలోని చింతరాజుపల్లి హరిజనవాడ ప్రాథమిక పాఠశాలను శనివారం ఆగస్మిక తనిఖీ నిర్వహించారు. ఆయన పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల చేత తెలుగు, ఆంగ్లము పాఠ్య పుస్తకాలను చదివించారు. విద్యార్థులు వర్క్ పుస్తకాలను పూర్తి చేశారో లేదో పరిశీలించి విద్యార్థులకు తగు సూచనలు అందజేశారు. విద్యతోపాటు వివిధ నైపుణ్యాలలో కూడా ప్రావీణ్యాన్ని పెంపొందించుకోవాలని వారు విద్యార్థులకు సూచించారు. మరుగుదొడ్లను పరిశీలించారు. ప్రతిరోజు నాలుగు పర్యాయములు మరుగుదొడ్లను శుభ్రం చేయాలని, పాఠశాల ఆవరణంలో ఉన్న పిచ్చి మొక్కలను ఖాళీగా ఉన్న సమయాలలో తొలగించే బాధ్యత కూడా ఆయాలు చూసుకోవాలని ఆయాలకు తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న డొక్కా సీతమ్మ

# డిసెంబరులోగా పక్కా గృహాలు పూర్తి చేయాలి

## డిసెంబరులోగా పక్కా గృహాలు పూర్తి చేయాలి మండల ప్రత్యేక అధికారి జయసింహా



సిద్ధవటం సెప్టెంబర్28(పత్తి శ్రీనివాసులు తరణం విలేఖరి) గత ప్రభుత్వంలో మంజూరైన పక్కా గృహాల లబ్ధిదారులు డిసెంబర్ నెలలోపల పూర్తిచేయాలని మండల స్పెషల్ ఆఫీసర్ జయసింహా లబ్ధిదారులకు సూచించారు.జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్ ఆదేశాల మేరకు మండల కేంద్రమైన సిద్ధవటం గ్రామ సచివాలయంలో శనివారం మండల స్పెషల్ ఆఫీసర్ జయసింహా అధ్యక్షతన మన ఇల్లు మన గౌరవం లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ సిద్ధవటం వెలుగు పల్లి జంగాలపల్లి కమ్మ పాలెం గ్రామాల్లో గత ప్రభుత్వంలో మంజూరైన పక్కా గృహాలు నిర్మించుకొని లబ్ధిదారులు డిసెంబర్ లోపల ప్రతి ఒక్కరూ పూర్తి చేయాలని లబ్ధిదారులకు తెలియజేశారు పొదుపు సంఘాల్లో ఉన్న లబ్ధిదారులు గృహాలు కట్టుకోవడానికి లోన్ తీసుకొని నిర్మించుకునే విధంగా వెసులుబాటు కల్పిస్తున్నామని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జవహర్ బాబు హౌసింగ్ ఏఈ చెన్నయ్య ఉపాధి హామీ ఏపిఓ నరసింహులు పంచాయతీ సెక్రటరీలు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ భారతి డిజిటల్ అసిస్టెంట్ దేవిడ్ తదితరులు పాల్గొన్నారు

# వెంకటేశ్వర స్వామీ చంద్రబాబుకు మంచి బుద్ధి ప్రసాదించు

## తిరుమల పవిత్రపై చంద్రబాబు పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు వై సీపీ శ్రేణులపూజలు



అన్నమయ్య సెప్టెంబర్ 28( తరణంబ్యూరో)వైఎస్ఆర్ సిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా పాప ప్రక్షాళన పూజలు నిర్వహించారు. తిరుమల పవిత్రపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన పాపాన్ని ప్రక్షాళన చేసేందుకు రాయచోటి నియోజక వర్గం లోని ఆలయాలలో ప్రత్యేక పూజలు,అభిషేకాలును వైఎస్ఆర్ సిపి శ్రేణులు నిర్వహించారు.వైఎస్ఆర్ సిపి అధినేత జగన్ మోహన్ రెడ్డి పిలుపుమేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల వైఎస్ఆర్ సిపి నాయకుల సమక్షంలో ముమ్మరంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన పాపానికి ప్రక్షాళన పూజలు జరిగాయి. వెంకటేశ్వర స్వామీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంచి బుద్ధి ప్రసాదించాలంటూ ప్రార్థనలు చేశారు. శ్రీ వెంకటేశ్వర స్వామి లడ్డూ ప్రసాదంలో ఎటువంటి కల్తీ జరగకున్నా కానీ జంతువుల కొవ్వు కలిసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ దుర్బిద్ధితో దుష్ప్రచారం చేస్తుండడం హేయమైన చర్యగా వైఎస్ఆర్ సిపి నాయకులు పేర్కొన్నారు.తిరుమల పవిత్రతను, స్వామి వారి ప్రసాదం విశిష్టతను ,శ్రీ వెంకటేశ్వర స్వామి వైభవాన్ని , టిటిడి పేరు ప్రఖ్యాతులను చంద్రబాబు మంటగలుపుచూ, భక్తుల మనోభావాలను దెబ్బతీస్తుండడం దారుణమని పేర్కొన్నారు.జగన్ పాలనలో ఆలయాలకు మహర్దశ... ఎన్నడూ లేని విధంగా రాయచోటి నియోజక వర్గంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి కృషితో ఆలయాల అభివృద్ధికి నిధుల వెల్లువ...లిసిజిఎఫ్ నిధుల ద్వారా 20 ఆలయాలు, తిరుమల శ్రీవాణి ట్రస్టు ద్వారా 76 ఆలయాలు, ధూపదీప నైవేద్యం ద్వారా ఆలయాల అభివృద్ధి.. జగన్ పాలనలో గడికోట శ్రీకాంత్ రెడ్డి కృషితోరాయచోటి నియోజక వర్గంలోని ఆలయాలకు మహర్దశ కల్గింది.ఎన్నడూ లేని విధంగా రాయచోటి నియోజక వర్గంలో గడికోట శ్రీకాంత్ రెడ్డి కృషితో ఆలయాల అభివృద్ధికి నిధులు వెల్లువలా వచ్చాయి.నియోజక వర్గంలో సిజిఎఫ్ నిధుల ద్వారా 20 ఆలయాలు, తిరుమల శ్రీవాణి ట్రస్టు ద్వారా 76 ఆలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు కాగా,ధూపదీప నైవేద్య పథకం ద్వారా పెద్దఎత్తున ఆలయాల నిర్వహణకు నిధులు మంజూరయ్యాయి.ఆలయాల నిర్మాణాలతో అపర శ్రీకృష్ణ దేవరాయలు గా జగన్ పేరొందారు.రాయచోటిలి లోని దక్షిణ కాశీగా పేరొందిన శ్రీ భద్రకాళీ సమేతవీరభద్ర స్వామి ఆలయానికి రూ 1.58 కోట్ల నిధులుతో పశ్చిమ రాజగోపురం, రూ 40 లక్షల నిధులుతో మాడ వీధులు,రూ 33 లక్షలతో గర్భగుడి ,విమాన గోపురంతదితర అభివృద్ధి పనులు, సంబేపల్లె మండలంలోని గుహేశ్వరి పసుపతినాథ ఆలయం: రూ 1.22 కోట్లు,శ్రీ దేవరరాయి నల్లగంగమ్మ తల్లి ఆలయం: రూ 1.18 కోట్లు,శెట్టిపల్లె గ్రామం తిమ్మక్క గారిపల్లె వద్ద లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం: రూ 1.50 కోట్లు,దేవపట్ల గ్రామంలోని దేవపట్లమ్మ తల్లి: రూ 1 కోటి, శెట్టిపల్లె గ్రామంలోని పెద్ద బిడికి లో రూ 25 లక్షలుతో సీతారాముల లక్ష్మణ ఆలయం, రూ 26 లక్షలుతో మారెమ్మ ఆలయ ప్రకారం మరియు ఫ్లోరింగ్ నిర్మాణం,చిన్నమండెం మండలంలోమండెం లక్ష్మీ నరసింహా స్వామి ఆలయం: రూ 1.50 కోట్లు, మల్లూరమ్మ ఆలయం: రూ 98 లక్షలు, మల్లూరు కొత్తపల్లె కోదండ రామాలయం: రూ 50 లక్షలు,

లక్కిరెడ్డిపల్లె మండలంలో...అనంతపురం గంగమ్మ ఆలయానికి సీసీ రోడ్లు తదితర అభివృద్ధి పనులు,గాలివీడు మండలంగాలివీడులో రామాలయ రాజగోపురం, ప్రహరీ నిర్మాణం: రూ 80 లక్షలు, పందికుంట లో వెంకటేశ్వర స్వామి ఆలయ , నిర్మాణానికి రూ 50 లక్షలు, పలు గ్రామాలలో ఆలయాల నిర్మాణాలకు నిధుల మంజూరు.రాయచోటి రూరల్ మండలం లోని బొట్లచెరువులో చౌడేశ్వరీ ఆలయ నిర్మాణానికి రూ 90 లక్షలు,యండపల్లె గ్రామంలోని భైరవ స్వామి ఆలయానికి రూ 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం, ప్రభుత్వ భూమిని 19.56 ఎకరాల భూములను దేవాదాయ శాఖలోని స్వాధీనం,పలు గ్రామాలలోని ఆలయాల నిర్మాణాలకు నిధుల మంజూరు.రామాపురం మండలంలోని పలు గ్రామాలలోని ఆలయాల నిర్మాణాలకు పెద్దఎత్తున నిధులు మంజూరు అయ్యాయి.

# గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో మన ఇల్లు -మన గౌరవం అవగాహన సదస్సు

## ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సోదరుడు మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



అన్నమయ్య సెప్టెంబర్ 28 (తరణం బ్యూరో)అన్నమయ్యజిల్లా రాయచోటి నియోజకవర్గంలో లోని సంబేపల్లి మండలం నారాయణరెడ్డి పల్లి లేఔట్ లో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా శనివారం చేపట్టిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమాన్ని గృహ నిర్మాణశాఖ వారి ఆధ్వర్యంలో లబ్దిదారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అసంపూర్తిగా ఉండే ఇండ్ల లబ్ధిదారులు త్వరితగతిన గృహములు నిర్మించుకోవాలని డిసెంబర్ 2024 తర్వాత వాటికి బిల్లులు చెల్లించరని అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను పూర్తిచేయాలని హౌసింగ్ అధికారులు పేర్కొన్నారు అలాగే లబ్ధిదారులు ఇప్పటికే గ్రూప్ లెవెల్ మరియు స్లాబ్ స్థాయి వరకు నిర్మించిన గృహంలో అక్టోబర్ నెలలోపు పూర్తి చేయాలని బేస్మెంట్ వరకు నిర్మించిన గృహాలను మార్చి 2025 లోపల పూర్తి చేయాలని వారు అన్నారు జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి శివయ్య మాట్లాడుతూ ఈ నారాయణరెడ్డి గారి పల్లి లేఔట్ రాష్ట్రంలోనే ఐదవ స్థానంలో ఉందని అలాగే లేఔట్ లో మొత్తం 5668 లబ్ధిదారులకు గృహాలు మంజూరవగా ఇందులో 3400 పైచిలుకు ఇప్పటికీ అసంపూర్తిగా ఉన్నాయన్నారు వీటన్నిటిని మూడు నెలల లోపు పూర్తి చేయాలని డిసెంబర్ 31 తర్వాత మీరు నిర్మించిన వారికి ప్రభుత్వము బిల్లులు చెల్లించధని వారు అన్నారు అలాగే మెటీరియల్స్ కు సిమెంట్ , ఇసుక, కడ్డీలు వీటికి అడ్వాన్స్ ఇస్తామని అలాగే లబ్ధి దారులు మెప్మా తరఫున 50 వేల రూపాయలు ఋణం పొందవచ్చు అని అందుకోసం మెప్మా కోఆర్డినేటర్ సహాయంతో పొందవచ్చు అని వారు పేర్కొన్నారు, అనంతరం టిడిపి యువ నాయకులు డాక్టర్ లక్ష్మీప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం చాలా మంచి కార్యక్రమము అని దీని ద్వారా లబ్ధిదారులు వారికున్న సమస్యలను నాయకులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరణ దిశగాపరిష్కరించుకునేందుకు వీలుగా ఉ ంటుందని పేర్కొన్నారు అలాగే లేఅవుట్లో ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే మంత్రి గారి చొరవతో వాటి పరిష్కారాన్ని కృషి చేస్తామని అన్నారులబ్ధిదారులు ఎవరైతే అసంపూర్తిగా ఉండే వాటిని పూర్తి చేసి సొంతింటి కల ను సాకారం చేసుకోవాల్ని అన్నారు మీరు అదృష్టవంతులని ఎందుకంటే ఇప్పటికే మీకు తెలుసు రాయుడు కాలనీ ఒకప్పుడు ఎంతో వెనుకబడిందని టౌన్ కి దూరంగా ఉందని అనుకున్నారు కానీ ఇప్పుడు అక్కడ స్థలం కొనాలంటే 40 లక్షల రూపాయల పైచిలుకు అవుతుందని వారు ఈ సందర్భంగా పేర్కొన్నారు అందుకే సొంతింటి కల అనేది ప్రతి పేదవారికి ఉంటుంది మీరు ఆ కలను వీలైనంత తొందరగా తీర్చుకోవాలని మీకు లెఔట్ లో వసతులు విషయంలో వచ్చే ఆరు నెలల లోపు విద్యుత్ ,త్రాగునీరు మరియు వైద్యము నిత్యం అందుబాటులో విధంగా చర్యలు తీసుకుంటామని వారు పేర్కొన్నారు ,మీకు ఉన్న సమస్యలన్నీ మంత్రి దృష్టికి తీసుకెళ్లి వీటి మీద త్వరలోనే అధికారులు తో మాట్లాడి త్వరితగతిన మీకు పరిష్కారం చేస్తామని ఈ సందర్భంగా వారు అన్నారు అలాగే ఎవరైనా మీ సమస్యలను చెప్పండి అని లబ్దిదారులను వారు కోరగా కొంతమంది లబ్ధిదారులు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి దృష్టికి లేఔట్ లో ముఖ్యంగా ఎవరైనా అనారోగ్యం బారిన పడితే రాయచోటికి వెళ్లాలంటే చాలా కష్టంగా ఉందని దానికోసం ఇక్కడ హాస్పిటల్ నిర్మించాలని లబ్ధిదారులు కోరగా వెంటనే స్పందించిన లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ఈ సమస్యను మంత్రి దృష్టికి తీసుకెళ్లి మొదటగా నాలుగు గంటలు డాక్టర్ ఇక్కడ ఉండే విధంగా ఏర్పాటు చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది, మరో లబ్ధిదారుడు పట్టాలు ఇచ్చారు గాని అవి రిజిస్ట్రేషన్లు చేయలేదు అందువలన మాకు ప్రభుత్వం ఇచ్చే రెండు లక్షల 30 వేల రూపాయలు సరిపోదు కాబట్టి బ్యాంకులకు లోన్ వెళితే ఎవరు ఇవ్వడంలేదని కాబట్టి మీరు దీన్ని పరిష్కరిస్తే మేము మా ఇల్లు నిర్మించుకుంటామని అంతేగాక ఎక్కువమంది నిర్మాణాలను పూర్తి చేస్తాం అని కొరగా ఈ సమస్యని మంత్రి దృష్టికి తీసుకెళ్తాం అన్నారు,అనంతరం ప్రజల దగ్గర నుండి అర్జీలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో శివయ్య,జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి,ఉపాధి హామీ జిల్లా అధికారి, వాసుబాబు. మున్సిపల్ కమిషనర్, హౌసింగ్ అధికారులు చంద్రశేఖర్, రమణయ్య మెప్మా అధికారులు ప్రజలు టీడీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# మన ఇల్లు మన గౌరవం

## హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన సదస్సు




మదనపల్లి సెప్టెంబర్ 28, ( బి. శ్రీనివాసులు రెడ్డి తరణం విలేఖరి ) :మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం ద్వారా హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందని మదనపల్లి ఎం పి డి ఓ భాను ప్రసాద్ తెలిపారు. శనివారం మదనపల్లి మండలం బొమ్మనచెరువు గ్రామ పంచాయతీ పరిధిలో ని హౌ సింగ్ లేఔట్ నందు లబ్ధిదారుల తో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా స్పెషల్ ఆఫీసర్ ఇరిగేషన్ ఎస్ ఈ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి భాను ప్రసాద్, మరియు హౌసింగ్ ఏఈ, ఆర్డబ్ల్యూఎస్ డిఈ, ఏపీఎం, ఏపిఓ, పి ఎస్ మరియు సచివాల సిబ్బంది మరియు ఉపాధి హామీ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ గృహ నిర్మాణ పనులు చేపట్టడానికి వీలుగా లే ఔట్ నందు రోడ్డు సౌకర్యం, త్రాగు నీటి వసతి ఏర్పాటు చేయాలని అధికారుల దృష్టికి తీసుకు రావడం జరిగింది. అనంతరం అధికారులు స్పందిస్తూ ప్రధాన మంత్రి అవాజ్ యోజన క్రింద 2019 నుండి 2024 వరకు హౌసింగ్ మంజూరైన లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించి పూర్తి చేసుకోవాలని కోరారు. ప్రభుత్వం లే ఔట్స్ నందు అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పిస్తుందని భరోసా ఇచ్చారు.కావున బొమ్మన చెరువు లే ఔట్ నందు లబ్ధిదారులు వంద శాతం గృహ నిర్మాణాలు మొదలు పెట్టి పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో హౌసింగ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా చర్యలు తీసుకోవాలి

## -జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్





కడప సెప్టెంబర్,28 (తరణం బ్యూరో) :- నిమ్న వర్గాల ప్రజలపై వివక్ష, అఘాయిత్యాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.శనివారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ హాలులో.. జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ అధ్యక్షతన సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ తోపాటు ప్రొద్దుటూరు డిఎస్పీ భక్తవత్సలం, సాంఘీక సంక్షేమ శాఖ డిడి సరస్వతి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకి సంబందించిన కేసులలో బాధితులకు న్యాయంతో పాటు త్వరితగతిన పరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు.సామాజిక రుగ్మతలను దూరం చేసి.. అన్ని వర్గాల ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేలా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ చేపడుతున్న చర్యలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.ఆయా ప్రాంతాల్లోని ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకుని అట్రాసిటీ కేసులు నమోదుకాకుండా అవగాహన పెంచాలన్నారు. సమాజంలో నేరాలను తగ్గించేలా, అట్రాసిటీ చర్యలకు పాల్పడితే పడే శిక్ష, కేసులు, సెక్షన్లు తదితర అంశాలపై అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు.దళితులకు ఎక్కడా అన్యాయం జరగకూడదని, జిల్లాలో సామాజిక రుగ్మతలను సమూలంగా తొలగించడమే లక్ష్యంగా పారదర్శకంగా, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని అన్నారు. ఈ అంశంలో ప్రత్యేక శ్రద్ధ వహించి భాదితులకు పరిహారం అందేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు.అలాగే వారికి సంబంధించిన భూ సమస్యలు ఏమైనా ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి సారించి త్వరితగతిన పరిష్కరించాలని కమిటీ సభ్యులైన అధికారులను ఆదేశించారు.అనంతరం సంబంధిత కేసుల అంశాలను.. ఆయా శాఖల నుండి హాజరైన విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులను జిల్లా రెవెన్యూ అధికారి వివరంగా అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో కడప , బద్వేలు, పులివెందుల డివిజన్ల ఆర్.డి.ఓ లు వెంకటపతి, చంద్ర మోహన్, వెంకటేష్, సంబందిత డిఎస్పీలు, ఎస్సి కార్పొరేషన్ ఈడి డా.వి. బ్రహ్మయ్య,ఎల్డిఎం జనార్దన్ , కమిటీ సభ్యులైన సంబందిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

# యువత, విద్యార్థులు స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగస్వాములవ్వాలి

## -జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి
## -వ్యాసరచన,వక్తృత్వం,డిబేటింగ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేత




కడప, సెప్టెంబర్ 28 (తరణం బ్యూరో) : యువత విద్యార్థులు స్వర్ణాంధ్ర 2047విజన్ లో భాగస్వాములై మీ భవిష్యత్తును మీరే నిర్మించుకునేందుకు సలహాలు, సూచనలు అందించాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి కోరారు.శనివారం పబ్లిక్ గ్రీవెన్స్ హాలులో స్వర్ణాంధ్ర విజన్ 2047 పై నిర్వహించిన పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు.జిల్లాలో సెప్టెంబర్ 26 తేదీన పాఠశాల, క్లస్టర్ స్థాయిలో, సెప్టెంబర్ 27 వ తేదీన మండల స్థాయిలో విజన్ స్వర్ణ ఆంధ్ర 2047 పై వ్యాసరచన, వక్తృత్వం , డిబేటింగ్ ల మీద విద్యార్థులకు పోటీలు నిర్వహించారు.మండల స్థాయిలో మొదటి స్థానంలో వచ్చిన విద్యార్థులకు సెప్టెంబర్ 28 తేదీన మున్సిపల్ హైస్కూల్ గాంధీనగర్ యందు జిల్లా స్థాయి పోటీలను నిర్వహించారు.ఈ పోటీలలో 36 మంది విద్యార్థులు వ్యాసరచన,36 మంది వక్తృత్వ పోటీలకు, 42 మంది డిబేటింగ్ పోటీలో పాల్గొన్నారువ్యాసరచన పోటీలు మొదటి స్థానం : యుసన , మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల ఉన్నత పాఠశాల ,వనిపెంట ద్వితీయ స్థానము: చిన్న రాయుడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ,భాకరాపేట మూడవ స్థానం: జి విష్ణు ఉజ్వల ఏపీఆర్ఎస్ గర్ల్స్ మైలవరం వక్తృత్వ పోటీలుమొదటి బహుమతి సాయి శరణ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల న్యూ మాధవరం రెండవ బహుమతి : జాహ్నవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గర్ల్స్ వేంపల్లి మూడవ బహుమతి : సుదర్శిత సాయి తేజ ఇంగ్లీష్ మీడియం స్కూల్, కాజీపేట .డిబేటింగ్ పోటీలుమొదటి స్థానం : మేఘన మరియు ఎస్ షణ్ముఖ ప్రియా ఏపీ ఆర్ ఎస్ మైలవరం ద్వితీయ బహుమతి : వి.దీపిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సికెదిన్నె మరియు భాను ప్రకాష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అంగడి వీధి మూడవ బహుమతి:బిందులత, జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, పులివెందుల మరియు గౌరీ శంకర్ గవర్నమెంట్ హై స్కూల్ అహోబిలాపురం, పులివెందుల, ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం అనురాధ, డిప్యూటీ ఎడ్యుకేషన్ ఆఫీసర్లు ,కడప మండల విద్యాశాఖ అధికారి , సెక్టోరియల్ అధికారులు, న్యాయ నిర్ణేతలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

# అంతర్జాతీయ టూరిజం లో గండికోటకు ప్రత్యేక స్థానం

## - జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి
## - జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపి రాళ్ల ఆదినారాయణ రెడ్డి
## గండికోటలో ఘనంగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు






కడప, సెప్టెంబర్ 28 (తరణం విలేఖరి) అంతర్జాతీయ టూరిజం మ్యాప్ లో గండికోట పర్యాటక కేంద్రానికి ప్రత్యేక స్థానాన్ని తీసుకువస్తామని జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి పేర్కొన్నారు.ప్రపంచ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని శు క్రవారం గండికోట పర్యాటక కేంద్రంలో.. గండికోట అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చేసిన పలు నిర్మాణాలకు.. జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తోపాటు జమ్మలమడుగు ఎమ్మెల్యే సి. ఆదినారాయణ రెడ్డి, జేసీ అదితి సింగ్, డిఎఫ్ఓ సందీప్ రెడ్డిలు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా వేదికపై జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ గండికోటను అభివృద్ధి చేయడానికి జమ్మలమడుగు ఎమ్మెల్యే చదిపిరాళ్ల ఆదినారాయణ రెడ్డి సహకారం అభినందనీయమన్నారు . గండికోటకు ఒక చరిత్ర ఉ ందని ఈ ప్రాంతాన్ని రాష్ట్ర లోనే కాదు దేశంలో ప్రసిద్ధిగాంచిన ప్రదేశంగా గుర్తుండిపోయే టట్లు అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పర్యాటక దినోత్సవం సందర్భంగా గండికోట ఉత్సవాలు అందరి సహకారంతో అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం గర్వాంగా ఉందన్నారు. ప్రస్తుతం నిర్వహణలో ఉన్న రోప్ వే ద్వారా గండికోట గార్జ్, పెన్నానది అందాలు ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్నాయన్నారు. గండికోటలో ఒబెరాయ్ సంస్థ వారు 5 స్టార్ రిసార్ట్ ను కూడా నిర్మించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో గండికోటను అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక హబ్ గా అభివృద్ధి చేస్తామన్నారు. ఇక్కడి హార్స్ రైడింగ్ రూట్, అడ్వెంచర్ అకాడమీ అబ్బురపరిచే విన్యాసాలతో పర్యాటకులను ఆకర్షిస్తోంది. గ్రాండ్ కానియన్ తో సమానంగా గండికోటను అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలను సిద్ధం చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో ఈ ప్రాంతం యొక్క రూపురేఖలు మారబోతున్నాయన్నారు. పర్యాటకం అంటే.. ఆదాయంతో పాటు ఆదయాన్నిచ్చే వనరుగా ఉండాలన్న ఉ ద్దేశ్యంతో గండికోట పర్యాటక ప్రాంతాన్ని దశల వారీగా అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. వైఎస్ఆర్ కడప జిల్లాలో అనేక చారిత్రక, పర్యాటక, దర్శనీయ స్థలాలు ఎన్నో ఉన్నాయని.. ఈ పర్యాటక దినోత్సవం సందర్భంగా జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించేందుకు జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో ముందుకు వెళుతున్నామన్నారు.జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి మాట్లాడుతూ... కులమతాలకు వర్గాలకు అతీతంగా పండుగ వాతావరణంలో అంగరంగ వైభవంగా గండికోట ఉత్సవాలను జిల్లా యంత్రాంగం నిర్వహిస్తుందన్నారు. జిల్లా యంత్రాంగం గండికోట ఉత్సవాలను అత్యంత ఘనంగా నిర్వహించడం ప్రతి ఒక్కరు సంతోషించదగ్గ విషయమన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజల క్షేమమే ధ్యేయంగా ముందుకు వెళుతుందన్నారు. గండికోట పర్యాటక అభివృద్ధితో జమ్మలమడుగు నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. గండికోట లో గ్రాండ్ కానియన్ లో మంచి అద్భుతమైన లోయలు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతాన్ని గ్రాండ్ కాన్యన్ కంటే అందమైన ప్రాంతంగా ప్రాచుర్యంలోకి తీసుకురావడం జరుగుతోందన్నారు. జమ్మలమడుగు నియోజకవర్గంలో అన్ని రకాల వనరులు పుష్కలంగా ఉన్నాయని, త్వరలో మరో థర్మల్ పవర్ కేంద్రం కూడా స్థాపితం కానుందన్నారు. అక్టోబర్ 7వ తేదీన నియోజకవర్గంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. గండికోటకు స్వదేశీ దర్శన్ కార్యక్రమంలో భాగంగా కేంద్రం నుండి నిధులు కూడా విడుదల చేసేందుకు కృషి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో గండికోట ఉత్సవాలను మరింత ఘనంగా నిర్వహిస్తామన్నారు. రాబోయే రోజులలో జమ్మలమడుగు నియోజకవర్గాన్ని రాష్ట్రంలో నెంబర్ వన్ గా అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ముందుగా అతిధులతో కలిసి జిల్లా కలెక్టర్.. ఎంట్రన్స్ గేట్, ఎక్వేరియన్ ఫెసిలిటీ సెంటర్, నూతన ఎస్.బి.ఐ. ఏటీఎం, నూతన ఒహెచ్ఎస్ ఆర్, నూతన వెహికల్ పార్కింగ్, నూతన ఆర్.ఓ. వాటర్ ప్లాంట్, కిడ్స్ ప్లే జోన్ లను ప్రారంభించారు.పర్యాటక దినోత్సవ గండికోట ఉత్సవాల సందర్భంగా ప్రొద్దుటూరు నృత్య తరంగిణి, జమ్మలమడుగు పరమేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థులు, విభిన్న ప్రతిభావంతులైన కామిశెట్టి వెంకట్ నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఉర్రూతలూగించాయి. అలాగే డిపివో కార్యాలయ ఏవో ఖాదర్ బాషా కవిత, శ్రీనివాస శాస్త్రి గీతాలాపనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పర్యాటక దినోత్సవ గండికోట ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలంకరణ గండికోట ప్రాంతం కన్నులవిందు చేసింది.అనంతరం ఇంటాక్ సంస్థ వారు ప్రచురించిన గండికోట ఇంఫ్ఫార్మేషన్ పాకెట్ డైరీ, తెలుగు రచయిత తవ్వా ఓబుల్ రెడ్డి రచించిన గండికోట బుక్ (5వ ఎడిషన్) అవిష్కరణలతో పాటు.. గండికోట అభివృద్ధి కమిటీ తరపున నియమించిన మ్యాన్ పవర్ కు నియామక పత్రాలను అలాగే పర్యటన్ దీదీ పర్యటన్ మిత్రలకు సర్టిఫికెట్ లను అతిధులతో కలిసి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించిన చిన్నారులు, కళాకారులకు జ్ఞాపికలు, ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక యువ నాయకులు భూపేష్ రెడ్డి, జమ్మలమడుగు ఆర్డీవో శ్రీనివాసులు, గండికోట సర్పంచ్ గురు ఈశ్వర్, ఎంపీటీసీ పద్మావతమ్మ, జిల్లా టూరిజం అధికారి సురేష్ కుమార్, టూరిజం మేనేజర్ రాం కుమార్, ఐసిడిఎస్ పీడి శ్రీలక్ష్మి, సోషల్ వెల్ఫేర్ డిడి సరస్వతి, డిఎంహెచ్ఓ డా. నాగరాజు తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ గొప్ప దేశ భక్తుడు

## తులసి రెడ్డి.



కమలాపురం, వేంపల్లి సెప్టెంబర్ 27 ( తరణం విలేకరి) దేహం కంటే దేశం మిన్న అని భావించి దేశం కోసం ప్రాణాలర్పించిన సర్దార్ భగత్ సింగ్ గొప్ప దేశభక్తుడని తులసి రెడ్డి కొనియాడారు. వేంపల్లి శనివారం సర్దార్ భగత్ సింగ్ 117 వ జయంతి నీ కాంగ్రెస్ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ జననీ జన్మ భూమిశ్చ స్వర్గాధపీ గరేయసీ అంటూ ఆంగ్లేయుల దాస్య శృంఖలాల నుంచి భారత మాత విముక్తికోసం ఉరికంబం ఎక్కి అమరుడయ్యాడన్నారు. భగత్ సింగ్ త్యాగం నేటి యువతకు స్ఫూర్తి కావాలన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, అమర్నాథ్ రెడ్డి,ఉ త్తన్న,సుబ్బరాయుడు, నాగరాజు,వినయ్ తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY KANAGUDURU NAGINI, PRINTED AT MARUTHI WEB PRINTERS, DOOR NO. 37/1342-2-3, CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJANEYAPURAM, POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT EDITOR OFFICE 37/1342-2- 3 CHALAMAREDDY PALLI , THILAKNAGAR, RAMANJAYANEPURAM,POST,KADAPA, Y.S.R / KADAPA DISTRICT, ANDHRA PRADESH. EDITOR : N. ANJANEYA REDDY. RNI NO: APTEL/2016/69526, Cell : 7013748049 Email : tharanamkvsm@gmail.com.